ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
5 వరంగల్
శుక్రవారం 29 మార్చి 2024

గురువారం ఉష్ణోగ్రతలు | గరిష్ఠం : 38.0°C | కనిష్ఠం : 22.5°C



రంజాన్ వేళలు
ఇఫ్తార్ : శుక్రవారం సా : 6.34 గం..
సహర్ : శనివారం ఉ : 4.50 గం..

కాంగ్రెస్‌లో వరంగల్ హీట్!



- ఎంపీ టికెట్ విషయంలో సీఎం వర్సెస్ మంత్రులు?
- ఏకాభిప్రాయం కుదరక ఎటూ తేల్చని అధిష్ఠానం
- వ్యవహారానికి తెరదించేందుకు ఏఐసీసీ నేతల ప్రయత్నాలు
- పొత్తులో భాగంగా టికెట్ తమకే కేటాయించాలని సీపీఐ పట్టు

వరంగల్, మార్చి 28 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : కాంగ్రెస్‌లో వరంగల్ ఎంపీ టికెట్ వ్యవహారం హీట్ పెంచుతోంది. అభ్యర్థిత్వం విషయంలో అటు సీఎంకు ఇటు మంత్రులకు మధ్య ఏకాభిప్రాయం కుదరడం లేదని, తలా ఒకరి పేరు చూపుతుండటంతోనే జాప్యం జరుగుతోందని తెలుస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి తనతో పాటు కాంగ్రెస్‌లోకి వచ్చిన దొమ్మాటి సాంబయ్యకు టికెట్ ఇప్పించుకునేందుకు ప్రయత్నాలు చేస్తుండగా, గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన ఇందిరకు టికెట్ ఇవ్వాలని మంత్రులు భట్టి, ఉత్తమ్ పట్టుబడుతున్నట్టు సమాచారం. దీంతో సీఎం, మంత్రుల మధ్య వరంగల్ సీటు విభేదాలకు బీజం వేస్తుందేమోనన్న చర్చ జరుగుతోంది. వరంగల్ స్థానం కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్నప్పటికి సరైన అభ్యర్థి లేరని సర్వేలు రిపోర్టులు వస్తుండటంతో ఎవరికి టికెట్ ఇవ్వాలో తేల్చుకోలేకపోతున్న అధిష్ఠానం అభ్యర్థిని ఖరారు చేయకుండా పెండింగ్‌లో పెడుతోందన్న ప్రచారం జరుగుతోంది. ఇదంతా ఇలా ఉంటే సీపీఐ రూపంలో కాంగ్రెస్‌కు మరో సమస్య ఎదురవుతోంది. పొత్తులో భాగంగా వరంగల్ సీటును తమకే కేటాయించాలని సీపీఐ కాంగ్రెస్‌పై ఒత్తిడి తెస్తోంది. లేదంటే ఫ్రెండ్లీ పోటీ తప్పదని కమ్యూనిస్టులు కాంగ్రెస్ అధినాయకత్వాన్ని కంగారు పెట్టిస్తున్నారు.

సీటుపై కాంగ్రెస్‌లో భేదాభిప్రాయాలు..

వరంగల్ ఎంపీ సీటు సీఎం రేవంత్‌రెడ్డికి మంత్రులకు మధ్య విభేదాలను తీసుకొస్తోందన్న చర్చ జరుగుతోంది. దొమ్మాటి సాంబయ్యకు ఇప్పించేందుకు రేవంత్‌రెడ్డి ప్రతిపాదనలు చేయగా.. మంత్రి కొండా సురేఖ తీవ్రంగా వ్యతిరేకించినట్టు ప్రచారం జరుగుతోంది. ఆమె జన్ను పరంజ్యోతికి టికెట్ ఇవ్వాలని కోరినట్టు సమాచారం. ఈ నేపథ్యంలోనే సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్ బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి రేవంత్‌రెడ్డితో చర్చించిన అనంతరం కాంగ్రెస్‌లో చేరారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి సురేఖతో ఉన్న సత్సంబంధాలతో తెరపై దయాకర్ పేరు చక్కర్లు కొట్టింది. ఇక గత అసెంబ్లీ ఎన్నికల్లో స్టేషన్‌ఘనపూర్ నుంచి పోటీ చేసి ఓడిపోయిన శనిగపురం ఇందిర వరంగల్ ఎంపీ టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. కాంగ్రెస్ ఎన్నికల కమిటీ సభ్యుడు, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో పాటు డిప్యూటీసీఎం భట్టి విక్రమార్క కూడా ఇందిర అభ్యర్థిత్వం వైపు మొగ్గు చూపుతున్నట్టు సమాచారం. సినీనటుడు శింబుతో కలిసి కర్నాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను బెంగళూరులో కలిసిన ఇందిర వరంగల్ టికెట్‌పై ఒత్తిడి తీసుకరాగా, డీకే కూడా ఇందిరా పేరును ప్రతిపాదిస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. వరంగల్ పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు మాత్రం ఎన్నికల ఖర్చు తాము భరించే పరిస్థితిలో లేమని, ఆర్థిక, అంగ బలం ఉన్న వారిలో ఎవరికి టికెట్ ఇచ్చినా తమకు అభ్యంతరం లేదని మెజార్టీ ఎమ్మెల్యేలు ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్‌మున్షికి ఇటీవల గాంధీభవన్‌లో జరిగిన అభిప్రాయ సేకరణలో తేల్చి చెప్పారట. వీరితో పాటు వైద్యులు రాగమల్ల పరమేశ్వర్, పెరుమాండ్ల రామకృష్ణ, సునితలతో పాటు అర డజను

మిగతా 8వ పేజీలో..

మాదిగలకే వరంగల్ అభ్యర్థిత్వం

రాష్ట్రంలో మూడు ఎంపీ సీట్లు ఎస్సీలకు రిజర్వు అవగా వీటిలో నాగర్‌కర్నూలు, పెద్దపల్లి ఎంపీ టికెట్లు మాల సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులకు ఇచ్చారు. ఇక మిగిలింది కేవలం వరంగల్ సీటు మాత్రమే. ఇది కచ్చితంగా మాదిగ సామాజిక వర్గానికి చెందిన నేతలకే టికెట్ ఇవ్వాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. దీంతో తొలుత వరంగల్ సీటుపై సీనియర్ నేత అద్దంకి దయాకర్‌కు మాట ఇచ్చిన కాంగ్రెస్.. మాల, మాదిగ సామాజిక వర్గాల సమీకరణల నేపథ్యంలో అద్దంకి విషయంలో పునరాలోచన చేస్తోందని తెలుస్తోంది. పైగా వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు కూడా మాల సామాజిక వర్గం వ్యక్తే కావడంతో వరంగల్ సీటు కచ్చితంగా మాదిగ సామాజిక వర్గం నేతకే కేటాయించాలని అధిష్ఠానం భావిస్తోంది.

తెరపైకి కడియం..





వరంగల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిపై ఉత్కంఠ పెరుగుతుంది. ఇప్పటికే ఎవరికి వారు కాంగ్రెస్ టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తుండటం, సీఎం, మంత్రులతో పాటు పీసీసీ, ఏఐసీసీ నేతల మధ్య అభ్యర్థుల విషయమై ఏకాభిప్రాయం రాకపోవడం లాంటి పరిణామాల నేపథ్యంలోనే.. బీఆర్ఎస్ అభ్యర్థి కడియం కావ్య ఎన్నికల బరి నుంచి తప్పుకోవటంతో కాంగ్రెస్ ఆశావహుల్లో టెన్షన్ మొదలైంది. స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కాంగ్రెస్ పార్టీలోకి తీసుకవచ్చేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న కాంగ్రెస్ అధిష్ఠానం.. కడియం శ్రీహరి కాంగ్రెస్‌లోకి వస్తే అయననే వరంగల్ ఎంపీ అభ్యర్థిగా బరిలో దించాలని యోచిస్తోంది. 2014లో కడియం శ్రీహరి వరంగల్ ఎంపీగా విజయం సాధించారు. దీంతో పాటు సుదీర్ఘకాలం రాజకీయాల్లో ఉండటంతో ఉమ్మడిజిల్లాలోని అన్ని పార్టీల నేతలతో శ్రీహరికి పరిచయాలున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీహరిని ఎంపీగా పోటీ చేయించి, ఆయన గెలిచిన తర్వాత స్టేషన్‌ఘనపూర్‌కు వచ్చే ఉపఎన్నికల్లో కడియం శ్రీహరి కుమార్తె కావ్యను ఎమ్మెల్యేగా పోటీ చేయిస్తారనే ప్రచారం జరుగుతుంది. ఒకవేళ శ్రీహరి పోటీ చేయకపోతే కావ్యనే ఎంపీ అభ్యర్థిగా బరిలో దింపవచ్చుననే చర్చ కూడా జరుగుతోంది. అయితే పార్టీ మారే విషయంలో తాము ఇంకా ఏం నిర్ణయం తీసుకోలేదని కడియం శ్రీహరి 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. దీంతో కాంగ్రెస్ టికెట్‌పై ఎన్నో ఆశలు పెట్టుకున్న నేతల్లో కడియం ఎపిసోడ్ ఉత్కంఠ రేపుతోంది. వరంగల్ టికెట్ ఎవరికి దక్కుతుందనే టెన్షన్ నెలకొంది.

కావ్య లేఖతో బీఆర్ఎస్‌కు షాక్..

పార్లమెంట్ ఎన్నికల ముంగిట బీఆర్ఎస్‌కు బిగ్ షాక్ తగిలింది. వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా ఖరారైన డాక్టర్ కడియం కావ్య తాను బీఆర్ఎస్ తరపున ఎన్నికల్లో పోటీ చేయలేనని అధినేత కేసీఆర్ లేఖ రాయటం సంచలనంగా మారింది. ఇప్పటి వరకు నేతలు మాత్రమే పార్టీని వీడి వెళ్లగా.. ఇప్పుడు ఏకంగా ఎంపీ అభ్యర్థి తాను పోటీ చేయలేనంటూ ఎన్నికల బరి నుంచి తప్పుకోవడం చర్చనీయాంశంగా మారింది. అయితే కొన్ని రోజులుగా పార్టీ నాయకత్వంపై వస్తున్న అవినీతి, భూకబ్జాలు, ఫోన్ ట్యాపింగ్ లాంటి వ్యవహారాలు, లిక్కర్ స్కాం లాంటివి పార్టీ ప్రతిష్టను దిగజార్చాయని, జిల్లాలో నాయకుల మధ్య సమన్వయం, సహకారం లేదని, ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఉన్నారని, ఇది పార్టీకి మరింత నష్టం చేస్తుందని, ఈ పరిస్థితుల్లో తాను పోటీ నుంచి విరమించుకోవాలని నిర్ణయించుకున్నానని, అభ్యర్థిగా అవకాశం ఇచ్చినందుకు కేసీఆర్‌కు ధన్యవాదాలని, తన నిర్ణయం పట్ల కేసీఆర్‌తో పాటు కార్యకర్తలు మన్నించాలని కడియం కావ్య ఆ లేఖలో కోరారు.

పార్టీని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి: గంట



కార్యక్రమంలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్

మిల్స్‌కాలనీ, మార్చి 28: భారతీయ జనతా పార్టీని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లే బాధ్యత ప్రతీ కార్యకర్త తీసుకోవాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ పిలుపునిచ్చారు. గురువారం శివనగర్‌లోని పార్టీ కార్యాలయంలో పార్టీ తూర్పు నియోజకవర్గ కన్వీనర్ పొట్టి శ్రీనివాస్ గుప్త అధ్యక్షతన జోనల్ ఇన్‌చార్జీలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ ఇన్‌చార్జీల ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ... నియోజకవర్గాల్లోని పోలింగ్ బూత్‌లను పటిష్ఠ పరుస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కార్యకర్తల్ని కోరారు. వరంగల్ పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేసుకొని మోదీకి వరంగల్ బహుమానంగా ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్‌సా, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్‌కుమార్, ఎరుకల రఘునారెడ్డి, కాసు శిల్ప, రత్నం కృష్ణకిషోర్, ప్రధానకార్యదర్శి బాకం హరిశంకర్, కార్యదర్శులు గడల కుమార్, ముంద్రాతి వెంకటేశ్వర్లు, సుమన్‌ఖత్రి, నాయకులు డాక్టర్ వన్నాల వెంకటరమణ, మహేష్, భరత్‌వీర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా కొనసాగుతున్న పది పరీక్షలు

వరంగల్ ఎడ్యుకేషన్, మార్చి 28: పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. గురువారం బయోలాజికల్ సైన్స్ పరీక్షకు వరంగల్ జిల్లాలో 99.85శాతం మంది, హనుమకొండ జిల్లాలో 99.88శాతం విద్యార్థులు హాజరయ్యారు. వరంగల్ జిల్లా వ్యాప్తంగా 9,455 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 9,441 మంది హాజరు కాగా 14 మంది గైర్హాజరయ్యారు. హనుమకొండ జిల్లా వ్యాప్తంగా 12,032 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 12,017 మంది హాజరుకాగా 15 మంది గైర్హాజరయ్యారు. రెండు జిల్లాల డీఈవోలు డి.వాసంతి, డాక్టర్ అబ్దుల్ హై పలు పరీక్ష కేంద్రాలను సందర్శించారు.

ప్రకటన

ఇందు మూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా ! నా క్లయింటు అయిన రుక్మోజు పుష్పగిరి, తండ్రి : వీరరాఘవులు, నివాసం : 16-6-173, పెరుకవాడ, వరంగల్ గారు వరంగల్లు పట్టణములోని ఏకశిల నగర్, శాంతినగర్‌లోని ఇ.నెం.16-3-86/ఏలో 100 చ.గజములు ఇల్లు మరియు ఖాళీ స్థలము అనగా ఇందు షెడ్యూల్ దాఖలా గల ఆస్తిని కొనుగోలు చేయుటకు గాను నిషాంత్ గోయల్, తండ్రి : సునిల్ గోయల్, నివాసం : 1-7-1279, అడ్వకేట్స్ కాలని, హన్మకొండ, వరంగల్ గారితో విక్రయ అగ్రిమెంటు ఏర్పర్చుకొని కొంత డబ్బును బయానాగా ఇవ్వనైనది. కావున ఇందు షెడ్యూల్ దాఖలా గల ఆస్తిపై ఎవరికైయిన ఎలాంటి ఆక్షేపణలు గాని, క్లేములు గాని, అభ్యంతరములు గాని ఉన్నచో ఈ దిగువ అడ్రసుకు వారము దినములలో తగిన సాక్ష్యాధారములతో తెలుపగలరు. లేనిచో నా క్లయింటు ఇందు షెడ్యూల్ దాఖలా గల ఆస్తిపై ఎవరికి ఎలాంటి ఆక్షేపణలు గాని క్లేములు గాని, అభ్యంతరములు గాని లేవని భావించి, షెడ్యూల్ దాఖలా ఆస్తిని రిజిస్ట్రేషన్ చేయించుకోగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములు చెల్లనేరవు.

షెడ్యూల్ : వరంగల్లు పట్టణములోని ఏకశిలనగర్, శాంతినగర్‌లోని ఇ.నెం. 16-3-86/ఏ లో 100 చ.గజములు ఇల్లు మరియు ఖాళీ స్థలము ఈ దిగువ హద్దులతో గలదు. తూర్పు : ఖాళీ ప్లాట్, పడమర : ఎన్. వీరేంద్రనాథ్ గారి ఇల్లు, ఉత్తరం : ఖాళీ ప్లాట్, దక్షిణం : 20 ఫీట్ల రోడ్.

సం/- పద్మ అరవింద్, అడ్వకేట్
ఇ.నెం. 8-11-180, పి.ఎన్.టి.టక్,
వరంగల్. సెల్ : 9849152264

VAAGDEVI
INSTITUTE OF MANAGEMENT SCIENCES
Approved by AICTE, New Delhi and Affiliated to KU, Warangal
Khammam Road, Bollikunta, Khila Warangal (Mandal), Warangal (T.S)

NOTIFICATION FOR RECRUITMENT OF FACULTY

Applications are invited from eligible candidates for the following positions for **MBA Programme.**

Professors, Associate Professors and Assistant Professors

- Qualifications and Experience as per AICTE/ University Norms.
- Pay Scale as per AICTE norms. Higher pay may be given for deserving candidates.

Filled in application along with all necessary certificate copies and two passport size photographs should reach the office within a week. The eligible candidates will be informed about the date and place of interview.

Date: 28-03-2024 Secretary & Correspondent

Phone: 8297376969, 9550895415, 9603020747
Email: recruitment@vaagdevi.edu.in, www.vaagdevimba.org

WANTED TEACHINGS & NON-TEACHING STAFF

We require well-experienced teaching staff with an English medium background for primary and secondary standards for the following posts:

Principal :

For the primary School:
English, Science, Social Studies, Maths.

For High school :
Maths, Science, English, Social Studies.

For Non-Teaching Staff :
PET, DTP Operator, Receptionist, Watchman.

Eligible for Teaching Staff :
Minimum 3 years of experience in their respective Post and English fluency is a must.

Interested and eligible candidates can attend walk-in interviews and demonstrate from April 1st to April 15th, 2024, during working hours.

SCHOLARS' PUBLIC SCHOOL
Tilak Road, LB Nagar, Kashibugga Warngal.
Cell : 903049419, 8897017717

ప్రశాంతంగా బార్ అసోసియేషన్ల ఎన్నికలు

- వరంగల్, హనుమకొండ కార్యవర్గాల ఎన్నిక
- న్యాయవాదులతో కోలాహలంగా అదాలత్ ప్రాంగణం

వరంగల్ లీగల్, మార్చి 28: వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా జరిగాయి. బార్ అసోసియేషన్లలో సభ్యులైన న్యాయవాదులు ఈ ఎన్నికల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. హనుమకొండ సుబేదారిలోని ఉమ్మడి వరంగల్ జిల్లా అదాలత్ ప్రాంగణంలో జరిగిన ఈ ఎన్నికల పోలింగ్ ఉదయం ప్రారంభమై సాయంత్రం వరకు కొనసాగింది. అనంతరం ఓట్ల లెక్కింపును చేపట్టి విజేతలను ప్రకటించారు.

వరంగల్ బార్ అసోసియేషన్..



అధ్యక్షుడు టి.జీవన్, ప్రధాన కార్యదర్శి మహ్మద్ ముదాసిర్ అహ్మద్ ఖయ్యూం

వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్‌కు జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా తీగెల జీవన్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ ముదసిర్ అహ్మద్ ఖయూమి విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో జీవన్ గౌడ్‌కు 254 ఓట్లు రాగా, తన సమీప అభ్యర్థి శ్రీరాఘవరావుకు 179 ఓట్లు వచ్చాయి. అదే విధంగా ముదసిర్‌కు 176 ఓట్లు రాగా, ఆయన సమీప అభ్యర్థి జి.శివకు 144 ఓట్లు పడ్డాయి. ఉపాధ్యక్షుడిగా పి.సుదర్శన్, అసోసియేషన్ మహిళా జాయింట్ సెక్రెటరీగా కె.గోపికారాణి, స్పోర్ట్స్, కల్చరల్ జాయింట్ సెక్రెటరీ జి.వెంకటరమణ, లైబ్రరీ జాయింట్ సెక్రెటరీగా పి.మురళీకుమార్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా బి.విక్రం, బి.అనిల్‌కుమార్, టి.అశోక్, ఎ.రాజ్‌కుమార్ ఎన్నికయ్యారు. తొమ్మిదిమంది బరిలో ఉండగా, వీరిలో నుంచి ఈ నలుగురు ఎన్నికయ్యారు. మహిళా కార్యవర్గ సభ్యురాలిగా ఎస్.శృతి ఎన్నికయ్యారు. 20 యేళ్ల సర్వీస్ గల న్యాయవాది కార్యవర్గ సభ్యుడిగా కె.రాజేందర్ ఎన్నికయ్యారు.

హనుమకొండ కార్యవర్గం..



అధ్యక్షుడు ఎం.రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి ఎల్.రమేష్

హనుమకొండ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులుగా మాతంగి రమేష్ బాబు, లాదే రమేష్ ఎన్నికయ్యారు. రమేష్ బాబుకు 478 ఓట్లు రాగా, తన సమీప అభ్యర్థి పి.సత్యనారాయణకు 254 ఓట్లు వచ్చాయి. అదే విధంగా ప్రధాన కార్యదర్శిగా ల్యాదే రమేష్‌కు 301 ఓట్లు రాగా, ఆయన సమీప అభ్యర్థి బి.శంకర్‌కు 164 ఓట్లు పడ్డాయి. ఉపాధ్యక్షుడిగా పి.రవీందర్, మహిళా జాయింట్ సెక్రెటరీగా జె.స్వప్న, స్పోర్ట్, కల్చరల్ జాయింట్ సెక్రెటరీగా బి.చిరంజీవి, కోశాధికారిగా జి.సదానందం ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా కె.రుత్విక్, ఎన్.సుహాస్, అనిల్ లాలానాయక్, టి.అచ్యుత్ కుమార్ ఎన్నికయ్యారు. మహిళా కార్యవర్గ సభ్యురాలిగా జి.రమాదేవి ఎన్నికయ్యారు.

లైసెన్స్‌డ్ తుపాకులను అప్పగించండి: సీపీ

వరంగల్ క్రైం, మార్చి 28: లోక్‌సభ ఎన్నికలను పురస్కరించుకుని అనుమతులు ఉన్న తుపాకులను కలిగిన వ్యక్తులు, ప్రైవేటు సంస్థలు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో అప్పగించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా తీసుకునే ముందస్తుచర్యల్లో భాగంగా ఆయుధాలను అప్పగించాలని ఆయన సూచించారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 201 అనుమతి ఉన్న తుపాకులు ఉన్నాయన్నారు. హనుమకొండ జిల్లాలో 131, వరంగల్ జిల్లాలో 52, జనగామ జిల్లాలో 18 ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. పోలీస్‌స్టేషన్‌లో అప్పగించిన ఆయుధాలను ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత తిరిగి ఇస్తామన్నారు. కాగా, జాతీయ బ్యాంకులు, ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే భద్రతా సిబ్బంది, గార్డు డ్యూటీలో ఉన్నవారికి మినహాయింపు ఉంటుందని అంబర్ కిషోర్ ఝా తెలిపారు.

గొర్రెల డీడీలు వాపస్

- లబ్ధిదారుల మొరవిన్న అధికారులు
- ఎట్టకేలకు వాటాధనం వెనక్కి..
- ఖాతాలో డబ్బులు వేస్తామన్న అధికారులు
- ఏడాది నిరీక్షణకు తెర..
- గొర్రెలు ఇవ్వకపోవడంతో అసంతృప్తి..



వరంగల్ వ్యవసాయం, మార్చి 28: గొర్రెల యూనిట్ల పంపిణీపై ఎట్టకేలకు అధికారులు లబ్ధిదారుల మొర ఆలకించారు. అప్పులు తెచ్చి డీడీలు కట్టామని, గొర్రెలైనా ఇవ్వాలని.. ఏదంటే డీడీలనైనా వెనక్కి ఇవ్వాలని పలుమార్లు అధికారులకు విన్నవించారు. ప్రస్తుతం తొలివిడత పంపిణీలో అవకతవకలు జరగాయంటూ ప్రభుత్వం ఏసీబీకి అప్పగించడంతో విచారణ జరుగుతోంది. దీంతో గొర్రెల సరఫరా అసాధ్యమని భావించిన అధికారులు లబ్ధిదారులకు డీడీలను తిరిగి ఇచ్చేందుకు రెడీ అయ్యారు. గత ప్రభుత్వం గొల్ల కురుమల అభివృద్ధి కోసం గొర్రెల పంపిణీ పథకాన్ని తీసుకువచ్చిన విషయం తెలిసిందే. తొలి విడతలో జిల్లాలో 10,187 గొర్రెల యూనిట్లను అందజేసింది. రెండో విడతలో 12,764 యూనిట్లు లక్ష్యంగా పెటుకుంది. కానీ 2023 ఎన్నికల ముందు వరకు జిల్లా వ్యాప్తంగా 1,114 మంది లబ్ధిదారులు తమ వాటాధనంకింద ఒక్కొక్కరు రూ.43,750 చెల్లించి డీడీలు తీసి అధికారులకు అప్పగించారు. ఇందులో కేవలం 555 మంది లబ్ధిదారులకు మాత్రమే యూనిట్లు (గొర్రెలు) మంజూరయ్యాయి. ఒక్కో యూనిట్ విలువ రూ.1.75 లక్షలు. వీటితో 20 ఆగ గొర్రెలు, ఒకటి(పోతు) మగది కలిపి ఒక యూనిట్‌గా పరిగణించి అందిస్తారు.

ఎన్నికల ముందు హడావిడి..

గత ప్రభుత్వం ఎన్నికల ముందు గొర్రెల పంపిణీపై హల్‌చల్ చేసింది. త్వరలోనే ఎన్నికల కోడ్ వస్తుందని భావించిన 1,114 మంది లబ్ధిదారులు రూ.43,750 డీడీలు తీశారు. ఆ తర్వాత హడావుడిగా కేవలం 555 మందికి మాత్రమే గొర్రెలు అందించిచేతులు దులుపుకున్నారు. దీంతో లబ్ధిదారులు అధికారుల, పాలకుల చుట్టూ ప్రదక్షిణలు చేసినా పట్టించుకున్న నాథుడే లేడు. ఈలోగా అసెంబ్లీ(2023) ఎన్నికల కోడ్ రావడంతో లబ్ధిదారులు అయోమయానికి గురయ్యారు. అయితే ఎన్నికల ఫలితాలతో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. అయినా లబ్ధిదారులకు మాత్రం యూనిట్లు అందకపోవడంతో లబోదిబోమన్నారు.

మొదటి విడతలో అక్రమాలతో ...

రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం శాఖల వారీగా సమీక్షలు చేసింది. అయితే మొదటి విడత గొర్రెల యూనిట్ల పంపిణీలో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయంటూ కాగ్ తన నివేదికలో పేర్కొనడంతో ప్రభుత్వం దీనిపై చర్యలకు సిద్ధమైంది. అవినీతిపై విచారణకు ఏసీబీకి అప్పగించింది. ఈ కేసు నడుస్తోంది. ఇదిలాఉంటే.. తొలి విడతలో అక్రమాలు జరిగితే రెండో విడత పంపిణీ ఆపడం సరికాదంటూ లబ్ధిదారులు అధికారులకు మొరపెట్టుకుంటూ వచ్చారు. ఈక్రమంలో ఇప్పట్లో గొర్రెలను ఇవ్వడం సాధ్యపడదని భావించిన అధికారులు లబ్ధిదారుల డీడీలను

మిగతా 8వ పేజీలో..

రెండో విడత గొర్రెల పంపిణీ ఇలా..

మండలం	యూనిట్ల లక్ష్యం	డీడీలు కట్టినవారు	మంజూరైన యూనిట్లు
సంగెం	1,000	65	36
గీసుగొండ	836	208	114
నెక్కొండ	1,084	25	24
దుగ్గొండి	942	22	12
ఖానాపురం	1,036	12	12
చెన్నారావుపేట	869	17	17
నల్లబెల్లి	921	73	12
నర్సంపేట	1,029	16	12
వర్ధన్నపేట	812	138	67
పర్వతగిరి	762	117	30
రాయపర్తి	1,120	258	108
వరంగల్	239	57	24
ఖిలావరంగల్	2,108	106	87
మొత్తం	12,764	1,114	555





పోచమ్మమైదాన్‌లో భారీ అగ్ని ప్రమాదం

రూ.2కోట్ల మేర నష్టం ?

- షాపింగ్ కాంప్లెక్స్‌లో చెలరేగిన మంటలు
- షార్ట్‌సర్క్యూట్‌తో దగ్ధమైన బ్యాంకెట్ హాల్, ఇన్సూరెన్స్ కార్యాలయం
- ఏసీ కంప్రెషర్లు పేలడంతో భారీ శబ్దాలు
- భయకంపితులైన స్థానికులు

7

Economy Classified Display COLOUR CLASSIFIED DISPLAY
ఆంధ్రజ్యోతి లో ప్రకటన ఇవ్వండి - అధిక ప్రచారం పొందండి
బ్లాక్ & వైట్ స్క్వేర్ సెం.మీ. Rs.170/-
ప్రతి మంగళ వారం & శుక్ర వారం కలర్ స్క్వేర్ సెం.మీ. మాత్రమే Rs.220/-
సింగిల్ మరియు డబుల్ కాలమ్స్ మాత్రమే...
వివరాలకు సంప్రదించగలరు
హన్మకొండ : 9985411677, 9985411676,
వరంగల్ : 9985406150, 9985408173
జనగామ : 9866431354, మహబూబాబాద్ : 9985418040
తొర్రూరు : 9985408003 జయశంకర్ : 9985401232

ఆర్ఎంపీలు.. డాక్టర్ అనే పదం వాడొద్దు

వరంగల్ మెడికల్, మార్చి 28: ప్రథమ చికిత్స చేసే వ్యక్తులు తమ పేరు ముందు డాక్టర్ అనే పదాన్ని వాడరాదని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి నోటీసులు జారీ చేశారు. ఇలాంటి వ్యక్తులు చేసే వైద్య సహాయ కేంద్రం ముందు ఫస్ట్ ఎయిడ్ సెంటర్, ప్రథమ చికి త్స కేంద్రమని మాత్రమే రాయాలని సూచించారు. తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ 2010 (రూల్ 2011) ఎవరూ అతిక్రమించినా చట్టరీత్యా చర్యలు తప్పవని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి హెచ్చరించారు.


హనుమకొండ జూపార్క్‌లో ఆస్ట్రిచ్ పక్షులకు నీరు కొడుతున్న సంరక్షకుడు


చిరుతపులి బ్యారక్ ఎదుట కూలర్ ఏర్పాటు చేసిన దృశ్యం

వణ్యప్రాణులకు వేసవి తాపం

ఎండలు మండుతున్నాయి. జనమే కాదు పశుపక్షాదులూ ఎండతీవ్రతకు అల్లాడుతున్నాయి. గురువారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో సగటున గరిష్ఠంగా 38డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదవగా.. మధ్యాహ్నం సమయంలో రహదారులు, కూడళ్లలో అంతగా జనసంచారం కనిపించలేదు. ఇక ప్రజలు శీతలపానీయాలను ఆశ్రయిస్తున్నారు. ఈనేపథ్యంలో హనుమకొండలోని వనవిజ్ఞాన్ కేంద్రం జూపార్క్‌లో చిరుతపులి ఉండే బ్యారక్‌కు పరదాలు, కూలర్ ఏర్పాటు చేయగా.. ఆస్ట్రిచ్ పక్షులకు, ఇతర జంతువులు, పక్షులు ఉండే బోన్ల చుట్టూ పరదాలు కట్టి సంరక్షకులు నీటితో తడుపుతున్నారు.

- ఫొటోలు : 'ఆంధ్రజ్యోతి' ఫొటోగ్రాఫర్, హనుమకొండ

ఉద్యోగాల పేరిట మోసం

రూ.5కోట్ల వసూలు

పోలీసుల అదుపులో నిందితుడు?

వరంగల్ క్రైం, మార్చి 28: ఉద్యోగాల పేరిట మోసం చేసి రూ.5కోట్లు వసూలు చేసిన నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. నలుగురు ముఠాగా ఏర్పడి గ్రూప్-1 ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేసి హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్ జిల్లాలకు చెందిన పలువురు నిరుద్యోగుల నుంచి రూ.5కోట్ల వరకు వసూలు చేసినట్లు తెలిసింది. ఈ విషయమై వరంగల్ పోలీసులకు సమాచారం అందడంతో నగరానికి చెందిన ఒక వ్యక్తిని గురువారం అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. అదుపులోకి తీసుకున్న నిందుతుడిని రహస్యంగా విచారిస్తున్నట్లు సమాచారం. కమిషనరేట్ కార్యాలయం సమీపంలోని పోలీస్‌స్టేషన్‌లో పెట్టి నిందితుడి నుంచి వాస్తవాలు సేకరించినట్లు తెలిసింది. పోలీసుల అదుపులో ఉన్న నిందితుడి కుమారుడితోపాటు మరో ఇద్దరు ఈ మోసంలో భాగస్వాములుగా ఉన్నట్లు పోలీసుల తమదైన శైలిలో చేసిన విచారణలో బహిర్గతమైనట్లు సమాచారం. ఇంకా పూర్తిస్థాయి విచారణ చేసి శుక్రవారం పోలీసులు వివరాలు వెల్లడించే అవకాశం ఉంది.

నేడే బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.15,2.30,6.00,9.15

SVC ఈశ్వర్ 70ఎంఎం - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30
SVC సంగీత 70ఎంఎం - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.00
SVC శివశక్తి 70ఎంఎం ఎ/సి - కాప్రా 11.15,2.30,6.15,9.30
శ్రీసాయిరాం 70ఎంఎం - మల్కాజిగిరి 11.15,2.30,6.15,9.30
గోకుల్ 70ఎంఎం ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.00,8.00,8.00,8.00,10.15,10.25, 1.10,3.45,4.10,6.20,8.55,11.30
ఐనాక్స్ జీఎస్ఎం - మదీనగూడ 10.00,11.00,2.00,5.00,8.00,11.00
సినిపొలిస్ - బాలానగర్ 10.00,1.00,4.00,7.00,10.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.30,10.30,10.50,1.25,1.40 4.25,7.15,7.30,10.20,10.35
ఐనాక్స్ నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.00,11.00,2.00,5.00,8.00,11.00
సినిపొలిస్ - చందానగర్ 11.00,2.00,5.00,8.00,11.00
ఐనాక్స్ అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.00,2.00,5.00,8.00,11.00
సినీటౌన్ - మియాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30
పీవీఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
మంజీరామాల్ - కూకట్‌పల్లి
రాఘవేంద్ర - మల్కాజిగిరి

ఏప్రిల్ 6న బ్రహ్మాండమైన విడుదల
సందీప్ కిషన్, లావణ్య త్రిపాఠి, జాకీష్రాఫ్
నటించిన సైన్స్ ఫిక్షన్ చిత్రం



SBK FILMS - 9849761038/9652052424

నేడే బ్రహ్మాండమైన విడుదల



PVR గలేరియా - పంజాగుట్ట 10.35AM
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.30AM
INOX జీఎస్ఎం - మదీనగూడ 12.40PM
INOX నెక్లెస్ సత్య - కావాడిగూడ 11.15AM
ASIAN ఎంజీబీ సినీస్క్వేర్ - నారపల్లి 10.30AM
JP జె.పి.సినిమాస్ - చందానగర్ 10.45AM

ONE MEDIA 7799090708

నేడే బ్రహ్మాండమైన విడుదల



FAMILY ENTERTAINER నేడే బ్రహ్మాండమైన విడుదల



SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

విజయవంతమైన 4వ వారం



విజయవంతమైన 3వ వారం
వెండి తెరపై ఘన చరిత్ర సృష్టిస్తున్న గత చరిత్ర
బాక్సాఫీస్ దగ్గర విజయపథంగా దూసుకుపోతున్న



సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

లక్ష్మీకళ - మూసాపేట్ 6.15pm
వృష్ణ 70ఎంఎం - కాటెదాన్ 6.00pm
రేపటి నుండి మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 1.20pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.40pm
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 7.45pm
గలేరియా - పంజాగుట్ట 4.55pm
పీవీఆర్ - ముసారాంబాగ్ 7.55pm
సి.పి.పి.ఎల్ - మల్కాజిగిరి 10.50pm
మంత్రామాల్ - అత్తాపూర్ 11.05pm
సుధా - శాలిబండ 7.55pm
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 11.10pm

BHUVANESHWARI PICTURES

విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.30,6.15,9.30

రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 2.30,9.30
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.15,2.15,6.15,9.15
వృష్ణ 70ఎంఎం ఎ/సి - కాటెదాన్ 2.15pm
తారకరామ 70 - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,2.30,9.30
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 12.00,5.30,8.20,11.00



సప్తగిరి 70 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 10.45,2.00,5.45,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

వాహనదారులకు జరిమానా

హనుమకొండ టౌన్, మార్చి28: డ్రంక్ అండ్ డ్రైవ్‌తో పాటు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా పట్టుబడ్డ 22మంది వాహనదారులకు జరిమానా విధించినట్లు హనుమకొండ ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ షాకూర్ తెలిపారు. గురువారం 22 మందిని కోర్టులో హాజరుపరచగా డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 18 మందికి రూ.22,100, డ్రైవింగ్ లైసెన్స్ లేని కేసులో ఐదుగురికి రూ.3,100 జరిమానాను న్యాయమూర్తి రమేశ్ విధించారన్నారు.

బైక్ ఢీకొని వృద్ధుడికి గాయాలు

హనుమకొండ టౌన్, మార్చి28: ద్విచక్రవాహనం ఢీకొని వృద్ధుడికి గాయాలైన సంఘటన బుధవారం సాయంత్రం పోలీస్ హెడ్‌క్వార్టర్ ఎదుట చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... లోటస్ కాలనీ చెందిన ఎస్.ఉపేందర్ (65) బుధవారం హెడ్‌క్వార్టర్ జంక్షన్‌లో రోడ్డు క్రాస్ చేస్తుండగా మాడిశెట్టి షణ్ముక అనే వ్యక్తి ద్విచక్రవాహనంతో నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తూ ఢీకొట్టగా ఉపేందర్‌కు కుడికాలు, చేతికి గాయాలయ్యాయి. బాధితుడి మనవడు సోమ సాయిశరత్ హనుమకొండ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

బస్సులో మరిచిపోయిన చీరలను అందజేసిన పోలీసులు

హనుమకొండ టౌన్, మార్చి28: హనుమకొండ బస్టాండ్‌లో బస్సులో మరిచిపోయిన చీరల బ్యాగును తిరిగి బాధితుడికి పోలీసుల అందజేశారు. పోలీసులకు కథనం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలుకు చెందిన ఓ ప్రయాణికుడు చీరెల బ్యాగుతో హైదరాబాద్‌కు వెళ్లేందుకు మంగవారం సాయంత్రం హనుమకొండ బస్టాండ్‌కు చేరుకున్నాడు. హైదరాబాద్‌కు వెళ్లేందుకు ముందుగా శ్రీశైలం బస్సు ఎక్కి తర్వాత మరో బస్సు రాగానే చీరెల బ్యాగును మరిచిపోయి ఆ బస్సు ఎక్కాడు. అయితే చీరెల బ్యాగు గుర్తుకొచ్చి మొదటి బస్సు వద్దకు వెళ్లగా.. ఆ బస్సు వెళ్లిపోయింది. బాధితుడు వెంటనే హనుమకొండ పోలీసులను ఆశ్రయించగా సీసీ పుటేజీల ఆధారంగా బస్సును గుర్తించి డ్రైవర్‌కు సమాచారం చేరవేశారు. తిరగుప్రయాణంలో చీరెల బ్యాగును తీసుకొచ్చి పోలీసుల సమక్షంలో బుధవారం రాత్రి బాధితుడికి అందజేశాడు. కాగా చీరెల విలువ రూ.50,000 ఉంటుందని పోలీసులు తెలిపారు.

మృతదేహం లభ్యం

మడికొండ, మార్చి 28 : మడికొండలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభించింది. స్థానిక ఎస్సై రాజబాబు తెలిపిన వివరాల మేరకు.. మడికొండలోని శ్రీరామ బార్ సమీపంలోని ఓ లాండ్రీ షాప్ వెనుక ఖాళీ స్థలంలో ఓ వ్యక్తి డ్రాయర్ మాత్రమే ధరించి బట్టలు లేకుండా బోర్లా పడి మృతి చెంది ఉన్నాడు. అక్కడ ఉండే వారిని విచారించగా సదరు వ్యక్తి రెండు, మూడు రోజులుగా అక్కడే తిరుగుతున్నాడని, ఇతర రాష్ట్రానికి చెదిన వాడై ఉంటాడని, హిందీలో మాట్లాడేవాడని చెప్పినట్లు తెలిపారు. మృతుడు ఆహారం లేక అలసిపోయి శరీరంలో ఓపిక లేక అలాగే ముందుకు పడిపోయి చనిపోయి ఉంటాడని తెలిపారు. కేసు నమోదు చేసి మార్చురీకి తరలించినట్లు ఎస్సై వెల్లడించారు. ఆచూకీ తెలిసిన వారు సెల్. 87126 85123, 87126 85248 నెంబర్లకు సమాచారం అందజేయాలని కోరారు.

పని బారెడు.. జీతం చారెడు..

● ఉపాధి క్షేత్ర సహాయకులపై పని భారం ● పెరిగిన పంచాయతీలు.. పెరగని ఫీల్డ్ అసిస్టెంట్లు
● 1,680 పంచాయతీలకు 800 మందే విధులు ● ఒక్కొక్కరికి మూడు నాలుగు పంచాయతీలు





హనుమకొండ, మార్చి 28 (ఆంధ్రజ్యోతి) : ఉపాధి హామీ పథకంలో క్షేత్ర సహాయకులపై పని భారం రోజు రోజుకు పెరుగుతోంది. వరంగల్, హనుమకొండ, జనగామ, మహబూబాబాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 1,668 గ్రామ పంచాయతీలు ఉండగా, క్షేత్ర సహాయకులు మాత్రం 800 మంది వరకే ఉన్నారు. మొదట్లో 1,018 మంది క్షేత్ర సహాయకులు ఉండేవారు. కొందరు మధ్యలో ఉద్యోగం మానేశారు. మరికొందరు వివిధ కారణాల వల్ల ఉద్యోగాల నుంచి తొలగింపబడ్డారు. కొంత మంది మరణించారు. దీనితో క్షేత్రసహాయకుల సంఖ్య క్రమంగా తగ్గుతూ వచ్చింది. ప్రస్తుతం ఉన్నవారిపైనే పని భారం పడుతోంది.

క్షేత్ర సహాయకుల కొరత

గత బీఆర్ఎస్ ప్రభుత్వం జిల్లాలు, మండలాలు, గ్రామ పంచాయతీల పునర్విభజన చేపట్టింది. 500 మించి జనాభా కలిగిన తండాలను సైతం గ్రామ పంచాయతీలుగా మార్చింది. దీనితో ఉమ్మడి వరంగల్ జిల్లాలో గ్రామ పంచాయతీల సంఖ్య 1080 నుంచి 1,668 వరకు పెరిగింది. పెరిగిన గ్రామ పంచాయతీలకు అనుగుణంగా క్షేత్ర సహాయకుల సంఖ్యను పెంచలేదు. గ్రామ పంచాయతీలు పెరగక ముందు గతంలో ప్రతీ పాత గ్రామపంచాయతీకి ఒక్కరు చొప్పున క్షేత్ర సహాయకులుఉ ఉండేవారు. ప్రభుత్వం గ్రామ పంచాయతీలను పెంచింది కానీ.. ఆ మేరకు క్షేత్ర సహాయకులను మాత్రం పెంచలేదు. ప్రస్తుతం పాత పంచాయతీల్లో పని చేస్తున్నవారికే కొత్తపంచాయతీల బాధ్యతలను కూడా అప్పగించింది. దీనితో ఒక్కో క్షేత్ర సహాయకుడు పెద్ద పంచాయతీలు అయితే రెండు, మూడు.. చిన్న పంచాయతీలైతే నాలుగైదు వరకు చూసుకోవలసి వస్తోంది. దీంతో వారిపై పని భారం పెరిగి సతమతమవుతున్నారు. ఉపాధి పనుల అమలును సరిగా పర్యవేక్షించలేని పరిస్థితి ఏర్పడుతోంది. క్షేత్రసహాయకుల కొరత వల్ల కొన్ని పంచాయతీల్లో కార్యదర్శులు కూడా ఉపాధి పనులను చూస్తున్నారు.

పని భారం

తమను క్రమబద్ధీకరించాలంటూ సమ్మెకు దిగిన క్షేత్ర సహాయకులను గత ప్రభుత్వం విధుల నుంచి తొలగించింది. వారు పెద్ద ఎత్తున ఆందోళన చేయడంతో వీరిని మళ్లీ విధుల్లోకి తీసుకున్నది. అయినప్పటికీ పంచాయతీకి ఒకరు చొప్పున క్షేత్రసహాయకులను నియమించలేదు. ఒక్కడే క్షేత్ర సహాయకుడు మూడు నాలుగు గ్రామపంచాయతీల్లో ఉపాధిహామీ పనులను పర్యవేక్షించాల్సి రావడం వల్ల కూలీల హాజరు నమోదు కష్టంగా మారుతోంది. కూలీల ఫొటోలను అప్‌డేట్ చేయలేకపోతున్నాడు. దీంతో క్షేత్రసహాయకులు చేసేది లేక ఒక గ్రామాన్ని వారు చూసుకుంటూ మిగిలిన గ్రామాల్లో హాజరు నమోదు బాధ్యతను కూలీల్లో ఒకరికి అప్పగిస్తున్నారు. ఇలా చేయడంతో పనులకు హాజరుకాని వారికి కూడా హాజరు వేసే అవకాశముంటుంది.

కొత్త సాఫ్ట్‌వేర్‌తో తిప్పలు

ఉపాధి హామీ పథకంలో భాగంగా గతంలో రాష్ట్రప్రభుత్వం రూపొందించిన సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించేవారు. అన్ని రాష్ట్రాల్లో సాఫ్ట్‌వేర్లు ఒకేలా ఉండాలని కేంద్రం ఆదేశించడంతో రెండేళ్లుగా కొత్తదానిని ఉపయోగిస్తున్నారు. ఈసాఫ్ట్‌వేర్‌తో గందరగోళ పరిస్థితి ఏర్పడుతోంది. పాత పంచాయతీ నుంచి విడిపోయి కొత్తగా ఆవిర్భవించిన వాటిలో కూలీలకు చెల్లింపులు ఆలస్యమవుతున్నాయి. కూలీల పేర్లు రెండు పంచాయతీల్లో నమోదు కావడంతో అధికారులు వాటిని వేరు చేశారు. అప్పుడు క్షేత్ర సహాయకులు లేకపోవడంతో పంచాయతీ కార్యదర్శులే పనులు పర్యవేక్షించారు. కేంద్రం తీసుకొచ్చిన కొత్త సాఫ్ట్‌వేర్ ప్రకారం పంచాయతీలు యూనిట్‌గా పనులు గుర్తించారు. అలాంటప్పుడు ఈ పంచాయతీకి ఒకరు చొప్పున క్షేత్ర సహాయకుడు ఉండాలి. కానీ అలా జరగడం లేదు. అన్ని చోట్ల కూలీల హాజరు నమోదు, క్షేత్ర స్థాయిలో చిత్రాలను అప్‌లోడ్ చేయడం కష్టంగా మారుతోంది. క్షేత్ర సహాయకులు తమకు అప్పగించిన పంచాయతీలకు వెళితేనే ఆ సాఫ్ట్‌వేర్ కూలీల హాజరు నమోదు అవుతుంది. దీంతో ఒక క్షేత్ర సహాయకుడు తనకు అప్పగించిన మూడు నాలుగు గ్రామ పంచాయతీలకు స్వయంగా వెళ్లి ఈ సాఫ్ట్‌వేర్ ద్వారా కూలీల హాజరు నమోదు చేయడం ఇబ్బందిగా మారుతోంది. ఈ మూడునెలలు ఉపాధి పనులు జోరుగా సాగుతాయి. పైగా వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు సరిగా పండక, పండిన పంటలు ఎండిపోయి వ్యవసాయ కూలీలకు పనులు దొరకని పరిస్థితులు ఏర్పడనున్న దృష్ట్యా ఉపాధి పనులకు ఎక్కువ మంది వచ్చే అవకాశం కూడా ఉన్నది.

వెట్టిచాకిరీ

చాకిరి బారెడు.. వేతనం చారెడు చందంగా ఉంది క్షేత్ర సహాయకుల పరిస్థితి. వారికి ఇచ్చే వేతనం అతి తక్కువ. కానీ పని భారం మాత్రం అధికంగా ఉంటోంది. ప్రస్తుతం క్షేత్ర సహాయకులకు రూ.10,500 ఇస్తున్నారు. ఇందులో కోతలు పోను వారి చేతికి అందేది రూ.8900 మాత్రమే. ఇందులోనూ కూడా ఇంకా కోతలు విధిస్తున్నారు. గ్రామ పంచాయతీలో 30 శాతానికిపైగా కూలీలు ఉపాధి పనులకు వచ్చేట్టు చేస్తేనే పూర్తి వేతనం ఇస్తారు. ఇది ఏ మాత్రం తగ్గిన వేతనంలో కోత పెడుతున్నారు. ఈ నిబంధన క్షేత్ర సహాయకులకు తీవ్ర నష్టం కలిగిస్తోంది. వ్యవసాయ పనులు ముమ్మరంగా జరిగినప్పుడు ఉపాధి పనులకు వచ్చే కూలీల సంఖ్య సహజంగానే తగ్గుతుంది. పైగా చిన్న పంచాయతీల్లో జాబ్ కార్డు కలిగిన కూలీలు తక్కువగా ఉంటారు కనుక పెద్దగా సమస్య ఉండడం లేదు. కానీ అదే 3500 నుంచి 4000 వరకు జాబ్ కార్డులున్న పెద్ద పంచాయతీల్లో 30శాతం మించి కూలీల హాజరు ఉండేట్టు చూడడం క్షేత్ర సహాయకులకు కష్టంగా మారుతోంది. ఈ నిబంధనను ఎత్తి వేయాలని వారు కోరుతున్నారు.

మూడు నెలలుగా వేతనాలు లేవు

క్షేత్ర సహాయకులకు వేతనాలు కూడా సకాలంలో అందడం లేదు. డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి వేతనాలను ఇప్పటివరకు చెల్లించలేదు. మార్చి నెల కూడా ముగుస్తోంది. తమకు ఇచ్చే వేతనాలే తక్కువ. అవి కూడా సకాలంలో చెల్లించకపోవడం వల్ల కుటుంబాలను పోషించుకోలేక ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని క్షేత్ర సహాయకులు ఆవేదన పడుతున్నారు.

రెగ్యులర్ చేసేదెప్పుడు ?

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలకు ముందు క్షేత్ర సహాయకులను రెగ్యులర్ చేస్తానని ప్రకటించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజులు అయినా ఇప్పటి వరకు ఆ వాగ్దానం అమలు కాకపోవడం పట్ల క్షేత్ర సహాయకులు విచారం వ్యక్తం చేస్తు న్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తమను ఏ మాత్రం పట్టించుకోలేదని, ప్రస్తుత ప్రభుత్వం అయినా తమను ఆదుకోవాలలని క్షేత్ర సహాయకులు కోరుతున్నారు. ప్రతీ గ్రామ పంచాయతీకి ఒక క్షేత్ర సహాయకుడిని నియమంచి పని భారం తగ్గించాలని, కనీస వేతనం రూ.21వేలు చెల్లించాలని, 30శాతానికిపైగా కూలీల హాజరు తప్పనిసరి నిబంధనను తొలగించాలని, ప్రతీ నెల వేతనాలను చెల్లించాలని, ప్రస్తుతం బకాయి ఉన్న మూడు నెలల వేతనాలను తక్షణమే చెల్లించాలని, తమ సర్వీస్‌ను రెగ్యులర్ చేయాలని క్షేత్ర సహాయకులు కోరుతున్నారు.

జాతీయ వైద్య సదస్సుకు డాక్టర్ కూరపాటి రమేష్‌కు ఆహ్వానం



వరంగల్ మెడికల్, మార్చి 28: ఢిల్లీలో ఈ నెల 29, 30 తేదీలల్లో జరుగనున్న హెర్నియా నేషనల్ కాన్ఫరెన్స్‌లో పాల్గొనేందుకు వరంగల్‌కు చెందిన డాక్టర్ కూరపాటి రమేష్‌కు ఆహ్వానం అందింది. ఈ మేరకు గురువారం డాక్టర్ కూరపాటి రమేష్ వివరాలను వెల్లడించారు. సంక్లిష్టమైన అడ్వాన్స్ లాపరోస్కోపిక్ ఆపరేషన్స్ నూతన వైద్య విధానంపై అవగాహన సదస్సులో ప్రసంగం ఉంటుందని పేర్కొన్నారు. నూతన వైద్యవిధానాల వల్ల ఖర్చు తగ్గడమే కాకుండా త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. కాగా, డాక్టర్ రమేష్‌కు ఆహ్వానం అందడంపై ఐఎంఏ ప్రతినిధులు, వరంగల్ సర్జికల్ అసోసియేషన్ సభ్యులు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

కాంగ్రెస్ మేనిఫెస్టో సభ్యుడిగా రియాజ్



హనుమకొండ సిటీ, మార్చి 28: కాంగ్రెస్ జాతీయ మేనిఫెస్టో కమిటీ సభ్యుడిగా టీపీసీసీ అధికార ప్రతినిధి, గ్రంథాలయ సంస్థ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ రియాజ్ నియమితులయ్యారు. హనుమకొండ జిల్లాకు చెందిన డాక్టర్ రియాజ్‌కు ఏడుగురు సభ్యులతో కూడిన కమిటీలో స్థానం కల్పించారు. ఈ మేరకు టీపీసీసీ అధ్యక్ష హోదాలో రేవంత్‌రెడ్డి కమిటీని ఏర్పాటు చేశారు. రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు చైర్మన్‌గా ఉన్న కమిటీ రానున్న లోక్‌సభ ఎన్నికల క్రమంలో ప్రజల వద్దకు వెళ్లనుంది. 15 రోజుల వ్యవధిలో ప్రజాభిప్రాయాలను సేకరించి ఏఐసీసీకి తెలియచేయనుంది.

మంద కృష్ణను కలిసిన అరూరి రమేష్

హనుమకొండ టౌన్, మార్చి28: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగను వరంగల్ బీజేపీ లోక్‌సభ అభ్యర్థి అరూరి రమేశ్ గురువారం హనుమకొండలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అరూరిని మంద కృష్ణ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.



అరూరిని సన్మానిస్తున్న మంద కృష్ణ

న్యూశాయంపేటలో కుక్కల స్వైర విహారం



గాయపడిన బాలిక

న్యూశాయంపేట, మార్చి 28: గ్రేటర్ వరంగల్ మహానగర పాలక సంస్థ 31వ డివిజన్ న్యూశాయంపేటలో గురువారం కుక్కలు స్వైర విహారం చేశాయి. న్యూశాయంపేటలోని పద్మశాలీ కాలనీకి చెందిన గుండు శరణ్య అనే బాలికను అలాగే రాసమల్ల వాడకు చెందిన పాలబిందల కనకలక్ష్మీ అనే వృద్ధురాలిపై గురువారం కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. వెంటనే బాధితులు స్థానిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స చేయించుకున్నారు. న్యూశాయంపేటలోని ప్రతీ కాలనీలో పదుల సంఖ్యలో కుక్కలు సంచరిస్తున్నాయని, మునిసిపల్ సిబ్బందికి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా మునిసిపల్ అధికారులు సిబ్బందిని పంపించి కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

ఇద్దరు పిల్లలతో తల్లి అదృశ్యం

చెన్నారావుపేట, మార్చి 28: మండలంలోని గురిజాల గ్రామానికి చెందిన ఓ మహిళ ఇద్దరు పిల్లలతో సహా అదృశ్యమైనట్లు ఎస్సై గూడ అరుణ్‌కుమార్ గురువారం తెలిపారు. వరంగల్ ఏనుమాములకు చెందిన దివ్యకు గురిజాలకు చెందిన దౌడు రాజుతో ఆరేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి మూడేళ్ల , ఏడాది వయసున్న వర్షిణి, పప్పి ఉన్నారు. రాజు స్థానిక ప్రైవేటు స్కూల్‌లో వాచ్‌మెన్‌గా పని చేస్తున్నాడు. రాజు మద్యానికి బానిసై నిత్యం ఇంట్లో గొడవకు దిగేవాడు. దీంతో విసుగు చెందిన దివ్య బుధవారం ఇంట్లో ఎవరికి చెప్పకుండానే ఇద్దరు పిల్లలను తీసుకొని వెళ్లిపోయింది. బంధువుల ఇంట్లో వెతికినా ఆచూకీ లభించలేదు. దివ్య తల్లి గురువారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

పోచమ్మమైదాన్‌లో భారీ అగ్ని ప్రమాదం

● చౌరస్తా సమీపంలోని షాపింగ్ కాంప్లెక్స్‌లో చెలరేగిన మంటలు ● షార్ట్‌సర్క్యూట్‌తో దగ్ధమైన బ్యాంకెట్ హాల్, ఇన్సూరెన్స్ కార్యాలయం



దగ్ధమవుతున్న షాపింగ్ కాంప్లెక్స్ లో మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

పోచమ్మమైదాన్, మార్చి 28: వరంగల్ నగరం నడిబొడ్డున పోచమ్మమైదాన్ చౌరస్తా సమీపంలోని ఓ షాంపింగ్ కాంప్లెక్స్‌లో గురువారం రాత్రి భారీ అగ్ని ప్రమాదం జరిగింది. షార్ట్‌సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా చెలరేగిన మంటలు... కాంప్లెక్స్‌లోని మూడు అంతస్థులకూ వ్యాపించాయి. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం. వరంగల్ పోచమ్మమైదాన్ చౌరస్తా సమీపంలోని జకోటియా షాపింగ్ కాంప్లెక్స్‌లో రెండో అంతస్తులో ఉన్న ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ కార్యాలయంలో గురువారం రాత్రి ఏడు గంటల సమయంలో షార్ట్‌సర్క్యూట్ జరిగింది. పొగరావడం గమనించిన సిబ్బంది భయంతో బయటకు పరుగులు తీశారు. అనంతరం కాంప్లెక్స్‌లోని మిగతా షాపుల నిర్వాహకులను అప్రమత్తం చేశారు. కాసేపటికే ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ కార్యాలయం పూర్తిగా మంటలు వ్యాపించి ఎగిసిపడ్డాయి. మూడో అంతస్థులో ఉన్న బ్యాంకెట్‌హాల్‌లోకి కూడా మంటలు వ్యాపించాయి. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని అర్ధరాత్రి వరకు మంటలను ఆర్పేందుకు యత్నించారు. ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, డీసీపీ దేవేందర్‌రెడ్డితో పాటు ఐదుగురు సీఐలు ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నించారు. ప్రమాదం సంభవించిన చోట ప్రజలు పెద్ద ఎత్తున గుమికూడటంతో వారిని అదుపుచేయడం కష్టంగా మారింది. దీంతో పోలీసులు పలుమార్లు స్థానికులను చెదరగొట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే మంటలకు కాంప్లెక్స్‌లోని ఏసీ కంప్రెషర్లు అన్నీ పేలగా.. ఆశబ్దాలకు జనం భయాందోళనకు గురయ్యారు. అప్రమత్తమైన అధికారులు వెంటనే విద్యుత్తు సరాఫరాను నిలిపివేశారు.

మూడు ఫైరింజన్లు, మునిసిపల్ వాటర్ ట్యాంకర్లతో.... మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు ఫైర్ సిబ్బంది శ్రమించారు. మూడు ఫైరింజన్లతో మూడు వైపులా నుంచి నీటిని చిమ్మినా మంటలు అదుపులోకి రాలేదు. ఈ క్రమంలోనే మునిసిపల్ వాటర్ ట్యాంకర్లతో సైతం నీటిని తీసుకువచ్చి మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు యత్నించారు. ఈ ప్రమాదంలో సుమారు రూ. రెండు కోట్లకు పైగా ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో స్థానికులు, పరిసరాల్లో నివాసం ఉండే వారు భయాందోళనకు గురవగా.. ఘటన జరిగిన ప్రాంతానికి సమీపంలో పెట్రోల్ పంపులు కూడా ఉండటంతో అందరూ ఆందోళనకు గురయ్యారు.

ఘటనా స్థలానికి మంత్రి సురేఖ

ఘటనా స్థలాన్ని దేవాదాయ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ సందర్శించారు. ఘటన విషయం తెలుసుకున్న మంత్రి హుటాహుటిన తరలివచ్చి అధికారులతో మాట్లాడారు. ప్రవమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. కలెక్టర్ ప్రావీణ్య, మునసిపల్ కమిషనర్ అశ్విని తానాజీవాకడే ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

అస్వస్థతకు గురైన సీఐ గోపి

మంటలను అదుపుచేసే అక్రమంలో మట్వాడ సీఐ గోపి అస్వస్థతకు గురయ్యారు. ఎగిసిపడుతున్న మంటలను భారీ స్థాయిలో పొగలు విరజిమ్మడంతో శ్వాస సంబంధ సమస్య తలెత్తి అస్వస్థతకు గురవడంతో వెంటనే ఆయన్ను ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా.. గోపి చికిత్స పొందుతున్నారు.



కాంప్లెక్స్ వద్ద గుమికూడిన ప్రజలు





సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న మంత్రి కొండా సురేఖ, వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య, బల్దియా కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే

దళిత యువకుడిపై దాష్టీకం

కూతురిని ప్రేమించాడని చితకబాదిన వైనం
టాస్క్‌ఫోర్స్ పోలీసుల అదుపులో ముగ్గురు వ్యక్తులు
వరంగల్ జిల్లా నర్సంపేటలో ఆలస్యంగా వెలుగులోకి ఘటన

నర్సంపేట టౌన్, మార్చి 28 : ప్రేమ వ్యవహారంలో ఓ దళిత యువకుడిని కొందరు వ్యక్తులు చితకబాదగా.. ఈ కేసులో వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణానికి చెందిన ముగ్గురిని వరంగల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు గురువారం అదుపులోకి తీసుకున్నారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన వివరాలిలావున్నాయి.

నర్సంపేట పట్టణానికి చెందిన బీసీ సామాజిక వర్గానికి చెందిన యువతి, మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని చర్లపాలెం గ్రామానికి చెందిన ఓదళిత యువకుడు ధర్మవరపు ప్రకాష్‌రాజ్ కొన్నేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. ఈ క్రమంలో తరుచూ ఆ యువకుడు నర్సంపేట వెళుతూ పట్టణంలో నివాసం ఉంటున్న యువతిని కలిసే వాడు. ఈ క్రమంలో వీరి ప్రేమ వ్యవహారం యువతి ఇంట్లో తెలిసి ప్రకాష్‌రాజ్‌ను మందలించారు. అయినా వారిద్దరూ ప్రేమించుకుంటూనే ఉండటంతో యువతి తండ్రి ప్రకాష్‌రాజ్‌ను తన కూతురికి దూరం చేయాలని భావించి.. తన స్నేహితులైన మాజీ ప్రజాప్రతినిధి, రియల్ ఎస్టేట్ వ్యాపారితోపాటు మరో ఇద్దరు కలిసి పథకం రూపొందించారు.

ఈ నెల 24న యువతి సెల్‌ఫోన్ నుంచి ప్రకాష్‌రాజ్‌కు 'ఇంట్లో ఎవరూలేరని నీవు రా' అంటూ మెసేజ్ పంపారు. తన ప్రియురాలే ఆ మెసేజ్ చేసిందనుకొని నర్సంపేటకు వచ్చిన ఆ యువకుడిని యువతి తండ్రి, అతడి స్నేహితులు చావబాది, యువకుడితోనే 100కు డయల్ చేసి, తాను యువతి ఇంట్లోకి దొంగతనానికి వచ్చానని, ఇదే సందర్భంలో గాయాలయ్యాయని చెప్పాలని బెదిరించి మరీ పోలీసులకు ఫోన్ చేయించారు.

దీంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని యువకుడిని ఆస్పత్రికి తరలించి వైద్యం చేయించి విచారణ చేయగా అతడు జరిగిన విషయాన్ని పోలీసులకు వివరించాడు. పోలీసులు యువకుడి తండ్రికి సమాచారం అందించగా.. ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో యువకుడి తండ్రి ఫిర్యాదు చేశారు. అయితే దళిత యువకుడిపై జరిగిన దాడిని పరువుదాడిగా భావించిన దళిత సంఘాలు పోలీసు ఉన్నతాధికారులను ఆశ్రయించారు. ఆ తర్వాత వరంగల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు యువకుడిని చితకబాదిన ముగ్గురిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్టు తెలిసింది. ఇదిలావుండగా ముగ్గురిని అదుపులోకి తీసుకున్న వారిని ప్రేమ వ్యవహారంతోపాటు భూ దందాలు, సెటిల్‌మెంట్లకు పాల్పడుతున్నారన్న ఆరోపణలపై సైతం టాస్క్‌ఫోర్స్ పోలీసులు విచారణ చేస్తున్నట్లుతెలిసింది. ఈ విషయంపై స్థానిక టౌన్ సీఐ రమణమూర్తిని సంప్రదించగా.. ఈ ఘటన గురించి తన దృష్టికి రాలేదన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న కేయూ మాజీ వీసీ ప్రొఫెసర్ వెంకటరత్నం

సాంకేతిక తోడ్పాటుతోనే వాణిజ్యాభివృద్ధి

వరంగల్ ఎడ్యుకేషన్, మార్చి 28: వాణిజ్యాభివృద్ధిలో సాంకేతిక పరిజ్ఞానం ఎంతగానో ఉపయోగపడుతుందని కేయూ మాజీ వీసీ ప్రొఫెసర్ వెంకటరత్నం అన్నారు. గురువారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 'ఫిన్‌టెట్ రెవల్యూషన్' అనే అంశంపై జరుగుతున్న జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ వెంకటరత్నం మాట్లాడుతూ... ఆధునిక సాంకేతిక రంగంలో వస్తున్న వినూత్నమైన టెక్నాలజీతో ప్రపంచ వర్తక, వాణిజ్య సులభతరమైందన్నారు. మారిన ప్రపంచానికి అనుగుణంగా వాణిజ్య రంగం రూపాంతరం చెందడంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేవారు.

కేయూ మాజీ రిజిస్ట్రార్ సాయిలు మాట్లాడుతూ... కొవిడ్ తర్వాత ఆన్‌లైన్‌లో వర్చువల్ సదస్సులు నిర్వహించుకోవడాన్ని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో యూజీసీ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ ప్రొఫెసర్ మల్లికార్జున్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, రిటైర్డ్ ప్రొఫెసర్లు రాజిరెడ్డి, సక్రియా, కృష్ణమాచారి, సెమినార్ డైరెక్టర్ డాక్టర్ కనకయ్య, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వరలక్ష్మి, ప్రొఫెసర్లు కృష్ణారెడ్డి, రాజేందర్, అమరవేణి, డాక్టర్ ప్రగతి, డాక్టర్ రజని, డాక్టర్ సాయిచరణ్, డాక్టర్ సురేష్, డాక్టర్ గిరిప్రసాద్, డాక్టర్ సునిత, డాక్టర్ సరిత, డాక్టర్ రమాదేవి, డాక్టర్ నిరంజన్, డాక్టర్ నరేందర్, పీఆర్వో ఆదిరెడ్డి పాల్గొన్నారు.



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న పాస్టర్ ఐజక్

కాంగ్రెస్ టికెట్ దళిత క్రిస్టియన్లకే కేటాయించాలి

వడ్డెపల్లి, మార్చి 28: వరంగల్ లోక్‌సభ కాంగ్రెస్ టికెట్ దళిత క్రిస్టియన్ సామాజిక వర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు కేటాయించాలని ట్రైసిటీ క్రిస్టియన్ ఫెలోషిప్ అధ్యక్షుడు పాస్టర్ ఐజక్, ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గేను, ఏఐసీసీ నేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీని కోరారు. గురువారం బాలసముద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయనతో పాటు ట్రైసిటీ క్రిస్టియన్ ఫెలోషిప్ ఉపాధ్యక్షుడు పాస్టర్ జోసఫ్ ప్రభాకర్ మాట్లాడారు. వరంగల్ లోక్‌సభ నియోజకవర్గంలో దళిత క్రిస్టియన్లు అధికంగా ఉన్నారని, డాక్టర్ రామకృష్ణకు టికెట్ కేటాయిస్తే ఇతర సామాజిక వర్గాలను కలుపుకొని అధిక మెజారిటీతో గెలిపించుకుంటామని అన్నారు. సమావేశంలో ట్రైసిటీ క్రిస్టియన్ ఫెలోషిప్ ప్రతినిధులు సువర్ణరాజ్, లాజరెస్, తాళ్లపెల్లి ప్రసంగి, డేవిడ్, పాస్టర్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

బెల్టు షాపులపై దాడి

వరంగల్ క్రైం, మార్చి 28: జిల్లాలోని పలుచోట్ల బెల్టు షాపులపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి రూ.1లక్ష విలువైన మద్యం స్వాధీనం చేసుకున్నారు. గురువారం టాస్క్ ఫోర్స్ ఏసీపీ ఎ.మధుసూదన్ ఆధ్వర్యంలో కేయూసీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సుబ్బాయిపల్లి, ఎల్కతుర్తి మండలం పరిధిలోని కేశవపూర్, దామెర గ్రామాల్లో దాడులు నిర్వహించారు. మద్యం స్వాధీనం చేసుకుని ఐదుగురిపై కేసు నమోదు చేశారు. ఈ విషయాన్ని ఏసీపీ మధుసూదన్ ధృవీకరించారు.

వ్యక్తి అదృశ్యం

వరంగల్ క్రైం, మార్చి 28: కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని జవహర్‌కాలనీ వాస్తవ్యుడైన పూజారి శంబు ప్రసాద్(48) బుధవారం రాత్రి ఇంటి నుంచి బయటిక వెళ్లి తిరిగిరాలేదు. ఈయనకు ఇటీవలే బ్రెయిన్ సర్జరీ జరగడంతో అనారోగ్యంతో ఉన్నాడు. అతడికి ఏమీ గుర్తుకు ఉండటం లేదు. ఈ విషయాన్ని కేయూ ఎస్ఐ దేవేందర్ ధృవీకరించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అచూకీ తెలిసిన వారు 8712685088 నంబర్‌కు తెలుపగలరని ఆయన సూచించారు.



జూనియర్ అసిస్టెంట్ ఆత్మహత్య



రవి(ఫైల్)

గిర్మాజీపేట, మార్చి 28 : వరంగల్ రైల్వేస్టేషన్ సమీపంలోని ధర్మారం బస్‌స్టాప్ ఎదురుగా మూడో రైల్వే లైన్‌లో గురువారం జూనియర్ అసిస్టెంట్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వరంగల్ జీఆర్‌పీ సీఐ జి.నరేష్ కథనం ప్రకారం. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన రావుల రవి (57) జనగామ జిల్లాలో పంచాయతీ రాజ్‌శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాడు. రవి గురువారం ఉదయం ఇంటి నుంచి బయటకు రాగా, రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో తల, మొండెం వేరు పడింది. రైల్వే సిబ్బంది ఇచ్చిన సమాచారం మేరకు జీఆర్‌పీ హెడ్‌కానిస్టేబుల్ జి.సుదర్శన్ సంఘటన స్థలానికి చేరుకుని మృతుడి వద్ద లభించిన సెల్‌ఫోన్ ఆధారంగా రవిగా గుర్తించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. మృతుడికి భార్య, ముగ్గురు కుమారులు, కుమార్తె ఉన్నారన్నారు. కాగా, ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

ఎమ్మెల్యే రేవూరిని కలిసిన చాడా..



ఎమ్మెల్యేకు స్వీట్లు తినిపిస్తున్న కొమురారెడ్డి

గీసుగొండ, మార్చి 28: పరకాల నియోజకవర్గ అధికార ప్రతినిధిగా ఎంపికైన చాడా కొమురారెడ్డి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డిని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. రేవూరికి, ఏఐసీసీ అధికార ప్రతినిధి సుజాతపాల్, జిల్లా అధ్యక్షురాలు స్వర్ణకు కొమురారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. చాడాను కాంగ్రెస్ జిల్లా మైనారిటీ నాయకులు మహ్మద్ జానీ, జానీపాష, మసూద్, జావేద్‌లు కలిసి శాలువాతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో పార్టీ మండల యూత్ అధ్యక్షుడు ఆకుల రుద్రప్రసాద్, ప్రవీణ్, నరేందర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్‌గా ఏలియా



ఏలియాకు నియామక పత్రం అందజేస్తున్న కొండా మురళీధర్‌రావు

సంగెం, మార్చి 28 : కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా వైస్ చైర్మన్‌గా మెట్టుపల్లి ఏలియా నియమితులయ్యారు. హనుమకొండలోని మురళీధర్ రావు నివాసంలో గురువారం పదవీ నియామక పత్రాన్ని ఏలియాకు అందజేశారు. పరకాల నియోజక వర్గంలోని సంగెం మండల కేంద్రానికి చెందిన ఏలియా కాంగ్రెస్ పార్టీలో అనేక ఏళ్లుగా పని చేస్తూ పార్టీ అభివృద్ధికి పాటుపడినట్లు మురళీధర్‌రావు తెలిపారు. రావడానికి కృషి చేసిన మురళీధర్ రావు, లక్ష్మారెడ్డి ఇతర నాయకులకు ఏలియా కృతజ్ఞతలు తెలిపారు.

వైభవంగా సంకష్ట చతుర్థి వేడుకలు

వరంగల్ కల్చరల్, మార్చి 28: సంకష్టహర చతుర్థి సందర్భంగా గురువారం నగరంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. శ్రీగణపతి సచ్చిదానంద వరద దత్తక్షేత్రం, శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయం, రంగంపేట శివాలయం, వెంకట్రామ జంక్షన్‌లోని రత్నగర్భ గణపతి దేవాలయంలో, శ్రీనివాస కాలనీలోని శ్రీశృంగేరి శంకర మఠంలో సాయంత్రం సంకష్ట చతుర్థి వేడుకలు జరిగాయి.

నిమ్మకాయల లారీ బోల్తా.. ఎగబడిన జనం



బోల్తా పడిన నిమ్మకాయల లోడ్ లారీ

మిల్స్‌కాలనీ, మార్చి 28: నిమ్మకాయలతో లోడ్‌తో వెళుతున్న లారీ ఉర్సు గుట్ట సమీపంలో గురువారం ఉదయం డివైడర్‌ను ఢీకొని బోల్తా పడింది. రాజమండ్రి నుంచి గోరక్‌పూర్‌కు వెళుతున్న లారీ ఉర్సు గుట్ట యూటర్న్ సమీపంలో ఓ ఆటోను తప్పించబోయి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్, క్లీనర్‌కు స్వల్ప గాయాలు అయ్యాయి. లారీలో నిమ్మకాయలు కొద్ది వరకు రోడ్డు మీద పడటంతో స్థానికులు నిమ్మకాయల కోసం స్థానికులు ఎగబడ్డారు. కార్పొరేటర్ ఎం.రవి ప్రమాద స్థలానికి చేరుకొని పరిస్థితి తెలుసుకున్నారు. నిమ్మకాయలు ఎవరూ తీసుకెళ్లవద్దని ప్రమాదంలో ఉన్నవారికి సహాయ పడాలని కోరారు. అనంతరం నిమ్మకాయలు వేరే వాహనంలోకి తరలించారు. మిల్స్ కాలనీ సీఐ మల్లయ్య ఘటనా వివరాలను సేకరించారు.

టెట్ ఆన్‌లైన్ ఫీజులు పెంచడం అన్యాయం

చెన్నారావుపేట, మార్చి 28 : టెట్ ఆన్‌లైన్ ఫీజులు పెంచడం నిరుద్యోగులపై పెను భారంగా ఉందని ఏఐఎఫ్‌డీఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేశ్ ఆరోపించారు. గురువారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుద్యోగులపై వరాల జల్లు కురిపిస్తుందని ఆశపడగా టెట్, ఉపాధ్యాయుల అర్హత టెస్టు పరీక్షల ఫీజులను అధికంగా పెంచడంతో నిరుద్యోగులు అన్యాయానికి గురవుతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షల ఆన్‌లైన్ ఫీజులను తగ్గించాలని ఆయన కోరారు.

త్రాసు.. తిరకాసు..

• తూకాల్లో మోసాలు • కిరాణా షాపు నుంచి మాల్స్ వరకు ఇదే పరిస్థితి
• కానరాని అధికారుల తనిఖీలు • వ్యాపారులు ఇష్టారాజ్యం..

మట్టెవాడ, మార్చి 28: గల్లీ కిరాణం షాపు నుంచి పెద్ద పెద్ద సూపర్ మార్కెట్లు, మాల్స్ వరకు తప్పుడు తూకాలతో వినియోగదారులు తీవ్రంగా మోసపోతున్నారు. సమతూకం లేని త్రాసులతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని వినియోగదారులు లబోదిబోమంటున్నా, సంబంధిత అధికారులకు మాత్రం పట్టడం లేదు. కాయకూరల నుంచి పప్పు, ఉప్పు, పండ్లు, బియ్యం, పెట్రోల్, డీజిల్, చికెన్, మటన్ ఏదీ కొన్నా తూకంలో మోసాలే ఎక్కువ ఉన్నాయని వినియోగదారులు వాపోతున్నారు. కిలో కొంటే వచ్చేది 850 నుంచి 900 గ్రాములేనని, పాలు, పెరుగు లీటరుకు 800-



ఎలక్ట్రిక్ కాంటా

900 మిల్లీలీటర్ల వరకే ఉంటున్నాయని పేర్కొంటున్నారు. త్రాసు(కాంట)లేకదు, ఎలక్ట్రానిక్, డిజిటల్ తూకం యంత్రాల్లో కూడా అవకతవకలు జరుగుతున్నాయని వాపోతున్నారు. మాంసం, చేపలు, చికెన్, కూరకాయలు, ఇతర నిత్యావసర సరుకులు ఒక్కటేంది ప్రతీది మళ్లీ తూకం వేస్తే తేడా కనిపిస్తోంది.

వ్యాపారులపై కొరవడిన నిఘా

నగరంలో పలు కిరాణదుకాణాలు, సూపర్‌మార్కెట్లలో ప్యాకెట్ల రూపంలో విక్రయించే వస్తువులపై ఆహార పదార్థాలపై తయారీదారి పేరు నాణ్యత ప్రమాణాలు, గడువు తేది, తయారీ దారి చిరునామా, ఇతర వివరాలు ఉండడం లేదు. ఇష్టం వచ్చినట్లుగా విక్రయిస్తున్నారు. చిప్స్, కారా, మిఠాయి, బిస్కెట్లు, బ్రెడ్లు, కేక్‌లు ఇతర ఆహార పదార్థాల ప్యాకెట్లపై ఎలాంటి వివరాలు ఉండడం లేదు. గడువు తీరినా, కల్తీ జరిగినా ఎవరికి సమాచారం ఇవ్వాలో వినియోగదారులకు తెలియని దుస్థితి. చేపల, కూరగాయల, పండ్లు, పూల మార్కెట్‌లలో పాత రకం త్రాసులు వాడుతున్నా సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ఎలక్ట్రానిక్ యంత్రాలపై తూకం వేస్తే కిలోకు 100-150 గ్రాముల వరకు తేడా వస్తున్నాయని చెబుతున్నారు. కొంత మంది వ్యాపారులు ఎలక్ట్రానిక్ యంత్రాన్ని లీటర్ మోడ్‌లో పెట్టి తూకం వేస్తున్నా పట్టించుకునేవారు కరువయ్యారు. అందులో 1000 గ్రాములు కాకుండా 1000 అని మాత్రమే చూపిస్తోంది. లీటరు మోడ్‌లో ఉంటే పాలు తీసుకుంటే 1000 (లీటరు) ఎంఎల్ చూపిస్తోంది. ఘన పదార్థం తీసుకుంటే (కిలో చేపలు తీసుకుంటే 900లే వస్తోంది.).

ఎలక్ట్రానిక్ కాంటాల ట్యాంపరింగ్ ..

సాధారణ త్రాసులతో మోసం చేస్తారని ఎలక్ట్రానిక్ కాంటాల్లో మోసం ఉండదని వినియోగదారుల్లో ఒక అభిప్రాయం ఉంది. కానీ వ్యాపారులు ఎలక్ట్రానిక్ కాంటాలను ట్యాంపర్ చేసి దోపిడీకి పాల్పడుతున్నారు. సాధారణ త్రాసుల కన్నా వీటిలో మరింత సులువుగా మోసం చేసేందుకు అవకాశం ఉండడమే దీనికి కారణం. ఎలక్ట్రానిక్ కాంటాలు ఖాళీగా ఉన్నప్పుడు డిస్‌ప్లే సున్నా (0) బరువు చూపిస్తుంది.



త్రాసు

తర్వాత సరుకులు, వస్తువులు పెట్టి బరువులు లెక్కిస్తారు. ఐతే ఎలక్ట్రానిక్ కాంటాలపై ఉండే ఆప్షన్లను మార్చడం ద్వారా తక్కువ సరుకు పెట్టినా ఎక్కువ బరువు డిస్‌ప్లే పై కనిపించేలా కొంత మంది వ్యాపారులు చేస్తున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ఉదాహరణకు 20 కిలోల సరుకు పెడితే 21.2 కిలోలుగా ఉన్నట్లుగా చూపుతోంది. అదే ఆప్షన్‌ను మారిస్తే సక్రమంగా 20 కిలోల బరువు చూపుతోంది. రేషన్ డీలర్ల చేతి వాటం మరి ఎక్కువగా ఉంటోందని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తనిఖీలు చేపట్టాలని కోరుతున్నారు.

తనిఖీలు చేసి కేసులు నమోదుచేస్తున్నాం..



వినియోగదారులు కొనుగోలు చేస్తున్నప్పుడు తూకం సరిచూసుకోవాలి. వ్యాపారులు తూనికల కొలతల శాఖలు ప్రామాణిక ముద్రను వేయించుకోవాలి. ఘన, ద్రవ ఆహార పదార్థాలు ప్యాక్ చేసే విక్రయించే వారికి అనుమతి ఉందా లేదా తెలుసుకోవాలి. ప్యాకింగ్ పూర్తి వివరాలను పరిశీలించాలి. బిల్లులు కచ్చితంగా అడిగి తీసుకోవాలి. పెట్రోల్, డీజిల్ పోయించుకునేటప్పుడు జీరో రీడింగ్ చూసుకోవాలి. తక్కువ వస్తే అధికారులకు ఫిర్యాదు చేయాలి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈ ఆర్థిక సంవత్సరంలో 810 కేసులు నమోదు చేశాం.

- రాజేశ్వర్ అసిస్టెంట్ కంట్రోలర్, తూనికల కొలత శాఖ వరంగల్ జోన్

గోడౌన్‌ల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలి

నగర పాలక సంస్థ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే



అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్

వరంగల్ కార్పొరేషన్, మార్చి 28: ఏనుమాముల మార్కెట్‌లో ఈవీఎంలను భద్రపరిచే గోడౌన్‌ల వద్ద పటిష్ట భద్రత కల్పించాలని వరంగల్ మహానగర పాలక సంస్థ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులకు సూచించారు. త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల నిర్వాహణలో భాగంగా గురువారం ఏనుమాముల మార్కెట్‌లోని ఈవీఎంలను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌లను అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. మే 13న లోక్‌సభ ఎన్నికల జరుగనున్న దృష్ట్యా ఇక్కడ వర్ధన్నపేట, నర్సంపేటతో పాటు 106- వరంగల్ తూర్పు నియోజక వర్గాలకు సంబంధించిన ఈవీఎంలను ఇక్కడే భద్రపరిచినట్లు వెల్లడించారు. ఎలాంటి అడ్డంకులు, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు సుమారు కిలోమీటరు పరిధిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కొన్ని ప్రాంతాల్లో రహస్య కెమెరాలు అమర్చి ఉంటాయని చెప్పారు. ఫైర్ సేఫ్టీ, అలారం, రిసెప్షన్ సెంటర్‌లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఇక్బాల్, డీటీ సుభాష్, ఆర్ఐ జలపతిరెడ్డిలతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

కొమ్మాల జాతర ఆదాయం రూ.14.77లక్షలు



జాతర ఆదాయాన్ని లెక్కిస్తున్న భక్తులు

గీసుగొండ, మార్చి 28: వారం రోజులుగా వైభవంగా జరిగిన కొమ్మాల శ్రీలక్ష్మి నరసింహస్వామి జాతర ఆదాయం రూ.14లక్షల 77వేల 9 వచ్చినట్లు ఆలయ ఈవో శేషగిరి తెలిపారు. గురువారం హుండీలను ఆదాయాన్ని లెక్కించారు. హుండీల ద్వారా రూ. 7,24,393 వచ్చినట్లు చెప్పారు. కొబ్బరికాయల వేలం ద్వారా రూ.63వేలు, కొబ్బరి చిప్పలు పోగు వేలం రూ. లక్షా41వేల16, పుట్నాలు,పేలాలు ద్వారా రూ.18వేల500 ఆదాయం వచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల ట్రస్టీ చైర్మన్ చక్రవర్తుల శ్రీనివాసాచార్యులు, ఎస్ఐ వెంకన్న, అర్చకులు రామాచార్యులు, విష్ణు, ఫణీంద్ర, ఎంపీపీ భీమగాని సౌజన్య, కాంగ్రెస్ అధికార ప్రతినిధి చాడా కొమురారెడ్డి, ఎంపీటీసీ గోపాల్, వీరాటి లింగారెడ్డి, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీభద్రకాళీ దేవాలయ హుండీ లెక్కింపు



హుండీ లెక్కింపును పర్యవేక్షిస్తున్న అధికారులు

వరంగల్ కల్చరల్, మార్చి 28: నగరంలోని శ్రీభద్రకాళీ దేవాలయంలో గురువారం హుండీలను దేవాదాయశాఖ కార్యాలయ పరిశీలకులు ఎం.అనిల్‌కుమార్ సమక్షంలో లెక్కించారు. రూ.39లక్షల33వేల240 ఆదాయం వచ్చింది. 387 అమెరికన్ డాలర్లు, 30 బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ పౌండ్స్, 31 మలేషియా రింగ్గెట్స్ లభించాయి. హుండీలో లభించిన వెండీ, బంగారంను తిరిగి హుండీలోనే చేశారు. కాగా ఆదాయాన్ని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో దేవాలయం పేరుపై జమ చేశారు. కార్యక్రమంలో శ్రీలక్ష్మి వెంకటేశ్వర సేవా సమితి సభ్యులు, దేవాలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు, దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పత్తి మోళ్లు యాజమాన్యంపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఉమారెడ్డి

వరంగల్ వ్యవసాయం, మార్చి 28: ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో గురువారం పత్తి మోళ్ల యాజమాన్యంపై అవగాహన కార్యక్రమం పత్తి పరిశోధన విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆర్.ఉమారెడ్డి (ఏడీఆర్) సహ పరిశోధన సంచాలకులు పాల్గొని పత్తి మోళ్ల భూమిలో కలియడంతో కలిగే లాభాలు, కాల్చడంతో కలిగే అనర్థాలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రాములు, ఎస్. ఓంప్రకాష్, ప్రశాంత్, అశ్విని పాల్గొన్నారు.

వరి సాగులో నీటిని పరిమితంగా వినియోగించాలి



వరిలో మీథేన్ గ్యాస్ ఉత్పత్తిపై పరిశోధన చేస్తున్న శాస్త్ర వేత్తలు

ఖానాపురం, మార్చి 28 : వరి పంటల సాగులో నీటి వినియోగాన్ని పరిమితంగా (తక్కువగా) వినియోగించాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు. డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం ఖానాపురం శివారులోని యడ్ల వాసుదేవరెడ్డికి చెందిన వరి పంట క్షేత్రాన్ని స్పెయిన్, ఫ్రాన్స్, అమెరికాకు చెందిన వ్యవసాయ శాస్త్రవేత్తలు సందర్శించారు.వరి పొలాల్లో ఎక్కువ నీటిని వినియోగించడం మూలంగా మీథేన్ వ్యాయువు అధిక మోతాదులో ఉత్పత్తి అవుతుందన్నారు. వరిలో మీథేన్ వాయువు ఉత్పత్తిపై పరిశోధన చేశారు. మీథేన్ వాయువు ఉత్పత్తి వల్ల పర్యారణానికి ముప్పు వాటిల్లుతుందని, కాలుష్యం పెరుగుతుందని వివరించారు. వరిలో మీథేన్ గ్యాస్ ఉత్పత్తిని నివారించడానికి వరిలో నీటి వినియోగాన్ని తగ్గించడానికి ఎడ్ల్యూడీ (అల్టర్‌నెట్ వెట్ అండ్ డ్రై) పైపులను వినియోగించాలని రైతులకు సూచించి, పైపులను అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ రెడ్డిఫౌండేషన్‌ప్రతినిధులు పృథ్వీరామ్, రాజు, రవి తేజ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

ఆర్బీఐ నినాదాల పోటీలో రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానం

చెన్నారావుపేట, మార్చి 28 : ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల సందర్భంగా రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ఆన్‌లైన్ వేదికగా నిర్వహించిన నినాదాల పోటీలో వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ తొమ్మిదో తరగతి విద్యార్థి వెలిదె ఆకాశ్ రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో లిచిచాడని హై స్కూల్ హెడ్మాస్టర్ టి.జయ, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ హవేలీ రాజు గురువారం తెలిపారు. అలాగే ఇదే పాఠశాల ఎనిమిదో తరగతి విద్యార్థిని బి.కీర్తన రాత్రికి రాత్రే నేను మిలియనీరుగా మారితే ఆ డబ్బును ఎలా ఉపయోగిస్తాను అనే అంశంపై నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ఆకాశ్ ప్రశంసాపత్రం, రూ. 4000, కీర్తనకు రూ.2000 నగదు బహుమతి అందించిందన్నారు. ఇద్దరు విద్యార్థులు, గైడ్ టీచర్లు మమత, మాధవిలను డీఈవో వాసంతి అభినందించిందన్నారు. జిల్లా, రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు, గైడ్ టీచర్లను ఉపాధ్యాయులు అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

గూడూరు, మార్చి 28 : గూడూరు మండలం మచ్చర్ల వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఎస్సై నగేష్ తెలిపిన ప్రకారం.. వరంగల్ జిల్లా నర్సంపేటకు చెందిన కుంటం శివకుమార్(55) అతని స్నేహితుడు గడ్డం అశోక్ కలిసి ద్విచక్ర వాహనంపై మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం గురిమిళ్లలోని శుభకార్యానికి హాజరై స్వగ్రామానికి తిరిగి వెళ్తుండగా గూడూరు మండలం మచ్చర్ల స్టేజీ సమీపంలోకి రాగానే బైక్ అదుపు తప్పి కిందపడ్డారు. ఈ క్రమంలో గూడూరు నుంచి మహబూబాబాద్ వైపు వెళ్తున్న పెట్రోల్ ట్యాంకర్ ఒక్కసారిగా ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో కుంటం శివకుమార్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందగా.. అతని స్నేహితుడు అశోక్‌కు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు అశోక్‌ను 108 ద్వారా మహబూబాబాద్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. కాగా, శివకుమార్ మృతదేహాన్ని గూడూరుకు పోస్టుమార్టంకు తరలించారు. శివకుమార్‌కు భార్య జమున, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

దాడిచేసిన వారిపై కేసు నమోదు చేయాలి

ప్రజా సంఘాల నాయకుల డిమాండ్



ధర్నా చేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

నర్సంపేట, మార్చి 28 : తొర్రూరు మండలం చెర్లపాలెం గ్రామానికి చెందిన దళిత యువకుడు ధర్మారపు ప్రకాశ్‌పై దాడిచేసిన దుండగులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ప్రజా సంఘాల నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు కలెపెల్లి ప్రణయదీప్, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంటి వీరప్రకాశ్ డిమాండ్ చేశారు. ప్రకాశ్‌పై దాడిచేసిన దుండగులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేస్తూ గురువారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొర్రూరు మండలం చెర్లపాలెంకు చెందిన ప్రకాశ్ నర్సంపేటకు చెందిన యువతితో చదువుకునే రోజుల నుంచి ప్రేమించుకుంటున్నారని వారు పేర్కొన్నారు. ఈ విషయం తెలిసిన యువతి తండ్రి గత కొన్ని నెలల క్రితం ప్రకాశ్‌ను బెదిరించి పద్ధతి మార్చు కోవాలని హెచ్చరించినట్లు వారు తెలిపారు.

కొన్ని రోజుల క్రితం అమ్మాయి సెల్‌ఫోన్ నుంచి నర్సంపేటకు రమ్మంటూ అమ్మాయి తండ్రి మెసేజ్ పంపించగా ప్రియురాలే మెసేజ్ పంపిందని నర్సంపేటకు వచ్చిన ప్రకాశ్‌ను అమ్మాయి తండ్రి, కొంతమందితో కలిసి విచక్షణారహితంగా కులం పేరుతో దూషిస్తూ కొట్టారని వారు ఆరోపించారు. హన్మకొండలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ప్రకాశ్‌ను ప్రజాసంఘాల నాయకులు పరామర్శించి వాస్తవాలను తెలుసుకున్నామని వివరించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు తడుగుల విజయ్, అందె రవి, బొట్ల నరేశ్‌తదితరులు పాల్గొన్నారు.

'గొర్రెల' డీడీలు వాపస్

5వ పేజీ తరువాయి

తిరిగి ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. తాము ఎంతో ఆశతో అప్పు చేసి మరీ డీడీలు కడితే గొర్రెలు ఇవ్వకపోవడం బాధాకరమని లబ్ధిదారులు వాపోతున్నారు.

ఎట్టకేలకు వాటాధనం వెనక్కి.

ఇస్తే గొర్రెలు ఇవ్వండి.. లేదా మా పైసలు మాకు ఇవ్వండి అంటూ ఏడాదిగా గొల్ల కురుమలు జిల్లా పశుసంవర్ధక శాఖ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. లబ్ధిదారుల నుంచి ఒత్తిడి పెరగడంతో ఆ శాఖ అధికారులు పరిస్థితిని కలెక్టర్‌తోపాటు ఆ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వారి మొర ఆలకించి ఎట్టకేలకు వాటాధనం చెల్లించిన వారికి తిరిగి వారి వాటాధనాన్ని చెల్లించేందుకు సిద్ధమయ్యారు. త్వరలోనే వారి డీడీలను తిరిగి చెల్లిస్తామని అధికారులు పేర్కొన్నారు.

లబ్ధిదారుల వాటాధనాన్ని తిరిగి చెల్లిస్తాం



డీడీలు కట్టి గొర్రెలు రాని లబ్ధిదారు వాటాదనాన్ని తిరిగి ఇవ్వాలని దరఖాస్తు చేసుకుంటున్నారు. దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు, బ్యాంకు ఖాతాలను మండల స్థాయిలో పరిశీలించి, జిల్లా కార్యాలయానికి తెప్పించుకుంటున్నాం. ఫైల్‌ను తయారు చేసి జిల్లా కలెక్టర్‌తోపాటు మాశాఖ ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకెళ్తున్నాం. త్వరలోనే లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తాం.

- బాలకృష్ణ, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి

కాంగ్రెస్‌లో వరంగల్ హీట్!

5వ పేజీ తరువాయి

మంది ఆశావహులు కాంగ్రెస్ పెద్ద చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఈ క్రమంలో టికెట్ ఆశిస్తున్న దొమ్మాటి సాంబయ్య, జన్ను పరంజ్యోతి, పసునూరి దయాకర్, ఇందిరతో పాటు మరో నలుగురైదుగురిని అధిష్ఠానం పిలిచి చర్చలు జరిపినట్టు సమాచారం. సునిల్ కనుగోలు సర్వే రిపోర్టు కూడా ఆశావహుల ముందుంచి పోటీపై వారి అభిప్రాయాలు సేకరించిందని, త్వరగా వరంగల్ సీటుపై తేల్చాలని సీఎం రేవంత్‌రెడ్డి కూడా సూచించినట్టు తెలిసింది.

వరంగల్ కోసం సీపీఐ పట్టు..

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పని చేసిన సీపీఐ లోక్‌సభ ఎన్నికల్లోనూ పొత్తు కొనసాగించాలని, అందులో భాగంగా తమకు వరంగల్ సీటు ఇవ్వాలని లేదంటే కరీంనగర్ ఇవ్వాలని, దీనిపై ఒకట్రెండు రోజుల్లో తేల్చాలని కోరుతోంది. కానీ కాంగ్రెస్ జనరల్ స్థానమైన కరీంనగర్‌ను వదులుకునే అవకాశం లేకపోవటంతో ఎస్సీ రిజర్వుడు స్థానమైన వరంగల్ తమకు దక్కుతుందనే ధీమాలో కమ్యూనిస్టులున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ అభ్యర్థిత్వం నుంచి కడియం కావ్య తప్పుకోవడం, ఆమె తండ్రి కడియం శ్రీహరి, ఆమె త్వరలోనే కాంగ్రెస్‌లో చేరతారన్న ప్రచారం నేపథ్యంలో కాంగ్రెస్ అభ్యర్థిత్వం ఎవరికి దక్కుతుందోనన్న చర్చ జరుగుతోంది.



WANTED

★ హన్మకొండ, వరంగల్ లోకల్‌లో పని చేయుటకు టెలికాలర్స్, రిసెప్షనిస్ట్, సిస్టమ్ ఆపరేటింగ్ అర్జెంటుగా కావలెను. జీతం : 8,000 – 10,000. సెల్ : 8688072125

AJW-188009

సెక్యూరిటీ గార్డ్స్, సూపర్‌వైజర్స్ కావలెను

★ హన్మకొండ, వరంగల్ లోకల్‌లో పని చేయుటకు సెక్యూరిటీగార్డ్స్. సూపర్‌వైజర్స్ అర్జెంటుగా కావలెను. జీతం : 12,000 – 14,000. 8గం॥, 12గం॥ కలవు. సెల్ : 8309693457

AJW-188008

సెక్యూరిటీ గార్డ్స్ వెంటనే కావలెను

★ WGL, HNK నందు గల Show Rooms, Hospitals నందు సెక్యూరిటీ గార్డ్స్ వెంటనే కావలెను. మరియు మా ఆఫీస్ నందు ఆఫీస్ అసిస్టెంట్ వెంటనే కావలెను. జీతం : 10,000/- to 15,000/-. సం.ప్ర॥ 6309922608.

AJW-0367

WANTED HOSPITAL STAFF

★ మెడికల్ షాప్ Boys / ఫార్మసిస్ట్‌లు, GNM నర్సులు, O.T. Assts. కావలెను. సంప్ర॥ GUARDIAN HOSPITAL ములుగు 'X' రోడ్, WGL. 12 to 2 pm.

AJW-0368

FLAT FOR SALE

★ GMR Brindawan Apartments లో తూర్పు ఫేసింగ్‌తో, H బ్లాక్‌లోని 3 బెడ్రూం (3BHK) అమ్మబడును. సంప్ర॥ 9849528260, 8989060665, 8143119333

AJW-186002

PLOTS FOR SALE

★ Kuda Layout Plots for Sale. Ready to House Construction at Near KITS College, Erragattu Gutta, Ambala Road, HNK. Contact : Srikanth. 7013397258, 8328168015

AJW-159741

PLOTS FOR SALE

★ Kuda Layout Plots for Sale. Ready to House Construction at Near Gorrekunta, Pothurajpally, Warangal. Contact : Srikanth. 7013397258, 8328168015

AJW-159742

TUITIONS

★ EAMCET Short Term Coaching, Tuitions for Diploma, B.Tech Students. Cont : KALESHWARI INSTITUTE OF MATHS & SCIENCE, near MGM Hospital, Warangal. Cell : 9032857572, 8186050481

AJW-159736

LEASE / RENT

HNK, అదాలత్ నుండి K.L.N రోడ్‌కు వెళ్ళే మెయిన్ రోడ్ (S.V. కాలనీ) రోడ్ నెం.5, 4 అంతస్తుల భవనం ప్రతీ ఫ్లోర్ 1650 Sft. కిరాయికి / లీజ్ కు ఇవ్వబడును. (న్యూ బిల్డింగ్). సెల్: 9502879612

AJM-11618

ప్రకటనల కొరకు సంప్రదించండి

హన్మకొండ
9985400013
8978510273
వరంగల్
9985406150
9985408173
జనగామ
9866431354
మహబూబాబాద్
9985418040
తొర్రూర్
9985418040
నర్సంపేట
9985418040
భూపాలపల్లి
9985401232
పరకాల
9985401232

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడీవీటీ



టెట్ ఆన్‌లైన్ ఫీజులు పెంచడం అన్యాయం

చెన్నారావుపేట, మార్చి 28 : టెట్ ఆన్‌లైన్ ఫీజులు పెంచడం నిరుద్యోగులపై పెను భారంగా ఉందని ఏఐఎఫ్‌డీఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేశ్ ఆరోపించారు. గురువారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుద్యోగులపై వరాల జల్లు కురిపిస్తుందని ఆశపడగా టెట్, ఉపాధ్యాయుల అర్హత టెస్టు పరీక్షల ఫీజులను అధికంగా పెంచడంతో నిరుద్యోగులు అన్యాయానికి గురవుతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో ఒక్క పేపరుకు రూ.200, రెండు పేపర్లు రాస్తే రూ.400 ఉండగా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క పేపరుకు రూ. 1000, రెండు పేపర్లకు రూ.2000 ఫీజు పెంచడంతో నిరుద్యోగులపై మోయలేని ఆర్థిక భారం పడుతుందన్నారు. నిరుద్యోగుల కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని పరీక్షల ఆన్‌లైన్ ఫీజులను తగ్గించాలని ఆయన కోరారు.

మదన్‌కుమార్‌ను సన్మానించిన బీఎస్పీ నాయకులు



గుండాల మదన్‌కుమార్‌ను సన్మానిస్తున్న బీఎస్పీ నాయకులు

నర్సంపేట, మార్చి 28 : బిఎస్‌పి జిల్లా అధ్యక్షుడిగా నియామక మయిన గుండాల మదన్‌కుమార్‌ను గురువారం బిఎస్‌పి నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా మధన్‌కుమార్‌కు బీఎస్‌పి నర్సంపేట నియోజకవర్గ అధ్యక్షుడు బుర్రిసాగర్, జిల్లా ప్రధానకార్యదర్శి బస్కె నాగరాజు, వరంగల్‌ఈస్ట్ నియోజకవర్గ అధ్యక్షుడు జన్ను అనిల్, వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షుడు చింతసామ్యూల్, నర్సంపేట నియోజకవర్గ నాయకులు శ్రీకాంత్ శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. ఈ కార్య క్రమంలో బీఎస్‌పి నాయకులు పాల్గొన్నారు.

● దుగ్గొండి : నూతనంగా బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన డాక్టర్ గుండాల మదన్ కుమార్‌ను మండలానికి చెందిన బీఎస్పీ సీనియర్ నాయకుడు గజ్జి దయాకర్ జిల్లా కేంద్రంలో గురువారం కలసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ మదన్‌కుమార్ ఎంపికతో జిల్లా పార్టీలో నూతన ఉత్తేజం కలిగిందన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బహుజనులు ఏకం కావాలని పిలుపు నిచ్చారు. పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిత్వానికి సహకరించాలని నూతనంగా ఎన్నికైన మదన్‌కుమార్ ఈ సందర్భంగా కోరారు.



మదన్‌కుమార్‌ను కలిసిన దయాకర్

కొమ్మాల జాతర ఆదాయం రూ.14.77లక్షలు

గీసుగొండ, మార్చి 28 : వారం రోజులుగా వైభవంగా జరిగిన కొమ్మల శ్రీలక్ష్మి నరసింహ స్వామి జాతర ఆదాయం రూ.14లక్షల 77వేల9 వచ్చినట్లు ఆలయ ఈవో శేషగిరి తెలిపారు. గురువారం హుండీల ఆదాయాన్ని లెక్కించారు. హుండీల ద్వారా రూ.7,24,393 వచ్చినట్లు చెప్పారు. కొబ్బరికాయల వేలం ద్వారా రూ.63 వేలు, కొబ్బరి చిప్పలు పోగు వేలం రూ. లక్షా41వేల16, పుట్నాలు, పేలాలు ద్వారా రూ.18వేల500 ఆదాయం వచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల ట్రస్టీ ఛైర్మన్ చక్రవర్తుల శ్రీనివాసాచార్యులు, ఎస్ఐ వెంకన్న, అర్చకులు రామాచార్యులు, విష్ణు, ఫణీంద్ర, ఎంపీపీ భీమగాని సౌజన్య, కాంగ్రెస్ అధికార ప్రతినిధి చాడా కొమురారెడ్డి, ఎంపీటీసీ గోపాల్, వీరాటి లింగారెడ్డి, కనకయ్య పాల్గొన్నారు.



జాతర ఆదాయాన్ని లెక్కిస్తున్న భక్తులు

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

● మరొకరికి తీవ్ర గాయాలు

గూడూరు, మార్చి 28 : గూడూరు మండలం మచ్చర్ల వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఎస్సై నగేష్ తెలిపిన ప్రకారం.... వరంగల్ జిల్లా నర్సంపేటకు చెందిన కుంటం శివ కుమార్(55) అతని స్నేహితుడు గడ్డం అశోక్ కలిసి ద్విచక్ర వాహనంపై మహబూ బాబాద్ జిల్లా బయ్యారం మండలం గురిమిళ్లలోని శుభకార్యానికి హాజరయ్యారు. స్వ గ్రామానికి తిరిగి వెళ్తుండగా గూడూరు మండలం మచ్చర్ల స్టేజీ సమీపంలోకి రాగానే బైక్ అదుపు తప్పి కిందపడ్డారు. ఈ క్రమంలో గూడూరు నుంచి మహబూబాబాద్ వైపు వెళ్తున్న పెట్రోల్ ట్యాంకర్ ఒక్కసారిగా ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో కుంటం శివకుమార్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందగా.. అతని స్నేహితుడు అశోక్‌కు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు అశోక్‌ను 108 ద్వారా మహబూబాబాద్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. కాగా, శివకుమార్ మృతదేహాన్ని గూడూరుకు పోస్టుమార్టంకు తరలించారు. శివకుమార్‌కు భార్య జమున, కుమార్తె, కుమారుడు ఉన్నారు.



మృతి చెందిన శివకుమార్, గాయపడిన అశోక్

తండాల్లో విద్యుత్ కనెక్షన్లు భద్రమేనా..?

ఇటీవల మండలంలో వరుస ప్రమాదాలు

మృత్యువాతపడుతున్న గిరిజనులు



మోత్యాతండాలో నలుగురి మృతికి కారణమైన విద్యుత్‌వైరు (ఫైల్)



ఇస్లావత్‌తండాలో స్తంభంపై తెగడానికి సిద్ధంగా ఉన్న విద్యుత్‌వైరు(ఫైల్)



మోత్యాతండాలో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే నాగరాజు(ఫైల్)

పర్వతగిరి, మార్చి 28 : తండాల్లో విద్యుత్ కనెక్షన్లు భద్రమేనా..? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మండలంలో ఇటీవల వరుస విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకుంటుం డడంతో గిరిజనులు మృత్యువాతపడుతున్నారు. ప్రస్తుత వేసవికాలంలో విద్యుత్ ప్రమాదాలు మరింతగా పెరిగే అవకాశాలు ఉండడంతో పలువురు ఆందోళన చెందుతున్నారు.

తండాల్లో విద్యుత్ కనెక్షన్లకు మీటర్లు లేకపోవడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, వోల్టేజీ సమస్యలతో ట్రాన్స్‌ఫార్మర్లు సైతం కాలిపోతున్నాయని అధికారులు వాపోతున్నారు. గిరిజనులు గృహవిద్యుత్‌కు గాను తప్పకుండా మీటర్లను ఏర్పాటు చేసుకోవాలని సూచిస్తున్నారు. గతంలో ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వం వంద యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించేదని, ప్రస్తుతం ఎవరికైనా 200 యూనిట్ల వరకు గృహాలకు విద్యుత్‌ను ఉచితంగా ఇస్తుండడంతో ఇప్పటికైనా ప్రతీ ఒక్కరూ మీటరు తీసుకుని దాని ద్వారానే విద్యుత్‌ను వినియోగించాలని అధికారులు సూచిస్తున్నారు. దీంతో ప్రమాదాలు జరగకుండా ఉంటాయని చెప్తున్నారు.

వరుస సంఘటనలు

మండలంలో ఇటీవల వరుస విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నారు. ఇటీవల జరిగిన మూడు ప్రమాదాల్లో ఆరుగురు వ్యక్తులు మృత్యువాతపడ్డారు. మండలంలోని మోత్యాతండాలో దుర్గమ్మ పండుగ సందర్భంగా చేపట్టిన ఏర్పాట్లలో జరిగిన పొరపాటు కారణంగా విద్యుత్‌షాక్‌తో ముగ్గురు వ్యక్తులు భూక్యా రవి, భూక్యా సునీల్, గుగులోత్ దేవేందర్‌లు అక్కడికక్కడే మృతి చెందగా, మరొక బాలుడు భూక్యా జశ్వంత్ ఆసుపత్రిలో చికిత్సపొందుతూ పదిరోజుల తరువాత మృతిచెందాడు. మరొక ఘటనలో ఈనెల 16వ తే దీన రావూరు శివారు గుగులోత్‌తండాలో గుగులోత్ వెంకన్న అనే వ్యక్తి తన ఇంటికి విద్యుత్ సరఫరా అయ్యే విద్యుత్‌తీగ.. ఇంట్లో బట్టలు ఆరవేసే ఇనుపతీగకు తగిలి విద్యుత్ ప్రసరణ కావడంతో విద్యుత్‌షాక్‌కు గురై మృతిచెందాడు. ఇంకొక ఘటనలో ఈనెల 23వ తేదీన మండలం లోని ముంజాలకుంట తండాలో రమావత్ వెంకన్న తన కొత్త ఇంటికి నీటివసతికిగాను బోరుకు మోటారును బిగిస్తుండగా విద్యుత్‌షాక్‌కొట్టి అక్కడికక్కడే మృతి చెందాడు. ఇలా కొద్దిరోజుల వ్యవధిలోనే జరిగిన విద్యుత్ ప్రమాదాల్లో ఆరుగురు మృతిచెందారు.

అక్రమ కనెక్షన్లతో ప్రమాదాలు

తండాల్లో అక్రమ కనెక్షన్లతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఏ తండాలో చూసినా ఒక్క ఇంటికి కూడా మీటర్ కనెక్షన్ లేదు. దీంతో ఆయా తండాల్లో లోవోల్టేజీ సమస్యతో విద్యుత్ ఉపకరణాలు కాలిపోతున్నాయి. తండాల్లో అదనపు ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ స్తంభాలు అవసరమైనా జీరో కనెక్షన్లు కావడంతో విద్యుత్ అధికారులు వాటిని ఏర్పాటుచేయలేని పరిస్థితి నెలకొంది. వేసవికాలంలో వోల్టేజీ సమస్యలతో విద్యుత్ ప్రమాదాలు మరింతగా పెరిగే అవకాశాలు ఉన్నాయి. దీంతో పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

200 యూనిట్ల వరకు ఫ్రీ కరెంటు

గతంలో ఎస్సీ, ఎస్టీలకు వంద యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్‌ను అందించేవారు. 101 యూనిట్లు దాటితేనే బిల్లులను జారీచేసేవారు. అయినప్పటికీ ఎస్సీ, ఎస్టీలు ఎవరూ మీటర్ల ఏర్పాటుకు ముందుకురాలేదు. కానీ ప్రస్తుత సర్కారు తెల్లరేషన్‌కార్డు కలిగిన గృహ వినియోగదారులందరికీ 200 యూనిట్ల వరకు గృహజ్యోతి పేరిట ఉచిత విద్యుత్‌ను అందిస్తుంది. ఫిబ్రవరి నెల నుంచి పథకాన్ని అమలుచేస్తుండగా, మార్చిలో జీరో బిల్లులు వచ్చాయి. ఎన్ని అడ్డంకులు ఎదురైనా సరే గృహజ్యోతి పథకాన్ని అమలు చేసి తీరుతామని ప్రభుత్వ పెద్దలు చెప్తున్నారు. ఎస్సీ, ఎస్టీలు సైతం మీటర్లను ఏర్పాటుచేసుకుని సక్రమ పద్ధతిలో విద్యుత్‌ను వినియోగించుకుంటే ప్రమాదాలు జరిగే అవకాశాలు చాలా మేరకు తగ్గుతాయి.

మీటర్లను ఏర్పాటుచేసుకోవాలి

చంద్రమౌళి, విద్యుత్ ఏడీఈ, పర్వతగిరి



తండాల్లో విద్యుత్ కనెక్షన్లకు మీటర్లను ఏర్పాటుచేసుకోవాలి. మీటర్లు ఏర్పాటుచేయకుండా అక్రమ కనెక్షన్లతో విద్యుత్‌ను వినియోగిస్తే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. వోల్టేజీ సమస్యతో గృహోపకరణాలు సైతం కాలిపోయే ప్రమాదాలు ఉన్నాయి. ప్రభుత్వం 200 యూనిట్ల వరకు గృహవినియోగదారులకు విద్యుత్‌ను ఉచితంగా అందిస్తుంది. కాబట్టి ప్రతీఇంటికీ మీటర్‌ను ఏర్పాటుచేసుకుని ప్రభుత్వం అందించే సబ్సిడీని వినియోగించుకోవాలి. తద్వారా ప్రమాదాలను సైతం నివారించవచ్చు.

బార్ అసోసియేషన్ ఎన్నిక ప్రశాంతం



పుట్టపాక రవి , సిలువేరు కిరణ్‌కుమార్

నర్సంపేట, మార్చి 28 : నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా న్యాయవాదులు పుట్టపాక రవి, సిలువేరు కిరణ్‌కుమార్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణంలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో గురువారం సమావేశమై బార్ అసోసియేషన్ నూతన కమిటీని ఏక గ్రీవంగా ఎన్నుకున్నట్లు సీనియర్ న్యాయవాది అంబటి శ్రీనివాస్ తెలిపారు. అధ్యక్షుడిగా పుట్టపాక రవి, ప్రధాన కార్యదర్శిగా సిలువేరు కిరణ్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా కొంగరి రాజు, సంయుక్త కార్యదర్శులుగా బొట్ల పవన్, నాగుల రమేశ్, కంసాని అశోక్, కోశాధికారిగా పొనుగోటి అజయ్, సభ్యులుగా తిరుమల్‌చౌహాన్, బొడ్డుపెల్లి అజయ్, మాంకాలి ప్రభాకర్, నందగిరి రజనీకాంత్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుట్టపాక రవితో పాటు నూతన కమిటీ సభ్యులను సీనియర్ న్యాయవాది అంబటి శ్రీనివాస్, న్యాయవాదులు బొకే అందజేసి అభినందించారు.

జూనియర్ అసిస్టెంట్ ఆత్మహత్య



గిర్మాజీపేట, మార్చి 28 : వరంగల్ రైల్వే స్టేషన్ సమీపంలోని ధర్మారం బస్‌స్టాప్ ఎదురుగా మూడో రైల్వేలైన్‌లో గురువారం జూనియర్ అసిస్టెంట్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వరంగల్ జీఆర్‌పీ సీఐ జి.నరేష్ కథనం ప్రకారం. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన రావుల రవి (57) జనగామ జిల్లాలో పంచాయతీ రాజ్‌శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాడు. రవి గురువారం ఉదయం ఇంటి నుంచి బయటకు రాగా, రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో తల, మొండెం వేరు పడింది. రైల్వే సిబ్బంది ఇచ్చిన సమాచారం మేరకు జీఆర్‌పీ హెడ్ కానిస్టేబుల్ జి.సుదర్శన్ సంఘటన స్థలానికి చేరుకుని మృతుడి వద్ద లభించిన సెల్‌ఫోన్ ఆధారంగా రవిగా గుర్తించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. మృతుడికి భార్య, ముగ్గురు కుమారులు, కుమార్తె ఉన్నారన్నారు. కాగా, ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

బాధిత కుటుంబానికి పరామర్శ

రాయపర్తి, మార్చి 28 : మండలంలోని మొరిపిరాల గ్రామంలో పీఏసీఎస్ డైరెక్టర్ ఓరుగంటి వెంకన్న తల్లి సోమలక్ష్మి అనారోగ్యంతో మృతి చెందగా గురువారం ఆమె మృత దేహానికి తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హమ్యానాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు సరికొండ కృష్ణారెడ్డి, మాచర్ల ప్రభాకర్‌లు నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

దాడిచేసిన వారిపై కేసు నమోదు చేయాలి

ప్రజా సంఘాల నాయకుల డిమాండ్



ధర్నా చేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

నర్సంపేట, మార్చి 28 : తొర్రూరు మండలం చెర్లపాలెం గ్రామానికి చెందిన దళిత యువకుడు ధర్మారపు ప్రకాశ్‌పై దాడిచేసిన దుండగులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ప్రజా సంఘాల నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు కలెపెల్లి ప్రణయదీప్, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంటి వీరప్రకాశ్ డిమాండ్ చేశారు. ప్రకాశ్‌పై దాడిచేసిన దుండగులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేస్తూ గురువారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొర్రూరు మం డలం చెర్లపాలెంకు చెందిన ప్రకాశ్ నర్సంపేటకు చెందిన యువతితో చదువుకునే రోజుల నుంచి ప్రేమించుకుంటున్నారని వారు పేర్కొన్నారు. ఈ విషయం తెలిసిన యువతి తండ్రి గత కొన్ని నెలల క్రితం ప్రకాశ్‌ను బెదిరించి పద్ధతి మార్చు కోవాలని హెచ్చరించినట్లు వారు తెలిపారు. కొన్ని రోజుల క్రితం అమ్మాయి సెల్‌ఫోన్ నుంచి నర్సం పేటకు రమ్మంటూ అమ్మాయి తండ్రి మెసేజ్ పంపించగా ప్రియురాలే మెసేజ్ పంపిందని నర్సంపేటకు వచ్చిన ప్రకాశ్‌ను అమ్మాయి తండ్రి, కొంతమందితో కలిసి విచక్షణారహితంగా కులం పేరుతో దూషిస్తూ కొట్టారని వారు ఆరోపించారు. హన్మకొండలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ప్రకాశ్‌ను ప్రజా సంఘాల నాయ కులు పరామర్శించి వాస్తవాలను తెలుసుకున్నామని వివరించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు తడుగుల విజయ్, అందె రవి, బొట్ల నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

రహదారికి పచ్చని తోరణం

ఖానాపురం, మే 28: మొక్కలు నాటండి, పర్యావరణాన్ని కాపాడండి అంటూ చెప్తున్న ఈ రోజుల్లో అనేక మంది ప్రజాప్రతినిధులు, అధికారులు మొక్కలు నాటి చేతులు దులు పుకుంటున్నారు. అయితే మండల కేంద్రంలోని పాత గ్రామపంచాయతీ నుంచి పెద్దమ్మగడ్డ, మనుబోతులగడ్డ, బండమీది మామిడి తండాకు వెళ్లే రహదారిలో రోడ్డుకు ఇరువైపుల చెట్లు ఏపుగా పెరిగాయి. ఓ వైపు ఎండలు మండుతున్నా రోడ్డుకు ఇరువైపుల ఉన్న చెట్లు పచ్చదనాన్ని పంచుతూనే రోడ్డుపై గొడుగులామారాయి. ఐదు సంవత్సరాల క్రితం హరిత హారం కార్యక్రమంలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రం నుంచి పెద్దమ్మగడ్డ గ్రామం మీదుగా మనుబోతులగడ్డ, బండమీది మామిడి తండా వరకు రోడ్డుకు ఇరువైపుల ఐదు కిలోమీటర్ల మేర సుమారు 700 మొక్కలు నాటారు వాటిని ఫారెస్ట్ వాచర్ జ్యోతుల నాగరాజు ప్రత్యేక శ్రద్ధతో సంరక్షించారు. ట్రీ గార్డులు అమర్చడం, మొక్కలకు పాదులు తీయడం, వేసవిలో నీటిని పట్టడం తదితర సంరక్షణ చర్యలు చేపడ్డంతో నాటి మొక్కలు నేడు వృక్షాలుగా మారి ఆ ప్రదేశంలో ప్రయాణించే వాహన చోదకులకు, బాటసారులకు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి.



ఖానాపురం నుంచి పెద్దమ్మగడ్డ దారిలో చెట్లు

వరి సాగులో నీటిని పరిమితంగా వినియోగించాలి




వరిలో మీథేన్ గ్యాస్ ఉత్పత్తిపై పరిశోధన చేస్తున్న శాస్త్ర వేత్తలు

ఖానాపురం, మార్చి 28 : వరి పంటల సాగులో నీటి వినియోగాన్ని పరిమితంగా (తక్కువగా) వినియోగించాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు. డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం ఖానాపురం శివారులోని యడ్ల వాసుదేవరెడ్డికి చెందిన వరి పంట క్షేత్రాన్ని స్పెయిన్, ఫ్రాన్స్, అమెరికాకు చెందిన వ్యవసాయ శాస్త్రవేత్తలు సందర్శించారు.వరి పొలాల్లో ఎక్కువ నీటిని వినియోగించడం మూలంగా మీథేన్ వాయువు అధిక మోతాదులో ఉత్పత్తి అవుతుందన్నారు. వరిలో మీథేన్ వాయువు ఉత్పత్తిపై పరిశోధనచేశారు. మీథేన్ వాయువు ఉత్పత్తి వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని, కాలుష్యం పెరుగుతుందని వివరించారు. వరిలో మీథేన్ గ్యాస్ ఉత్పత్తిని నివారించడానికి వరిలో నీటి వినియోగాన్ని తగ్గించడానికి ఎడబ్ల్యూడీ (ఆల్టర్‌నెట్ వెట్ అండ్ డ్రై) పైపులను వినియోగించాలని రైతులకు సూచించి, పైపులను అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ రెడ్డిఫౌండేషన్‌ప్రతినిధులు పృధ్వీరామ్, రాజు,రవితేజ, భాస్కర్ పాల్గొన్నారు.

రైతు ఆత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



రైతు కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

నల్లబెల్లి, మార్చి 28 : మండలంలోని ఆసరవెల్లి గ్రామానికి చెందిన రైతు నూనవత్ నవీన్ ఆత్మహత్యకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి డిమాండ్‌చేశారు. గురువారం ఆసర వెల్లి గ్రామానికి చేరుకొని మృతి చెందిన రైతు నవీన్ కుటుంబాన్ని పెద్ది పరామర్శించారు. రైతుల పంటలకు సాగునీరు అందక, పండిన పంటలకు సరైన గిట్టుబాటు ధర లేక, రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకోవడం అన్యాయమన్నారు. ఎన్నికల ప్రచారంలో రైతుల పంటలకు బోనస్‌లు ఇస్తామని, రుణమాఫీ చేస్తామని రైతులను భ్రమించారన్నారు. రైతులకు ఇంత వరకు చెప్పిన హామీలు అమలు కాలేదన్నారు. రైతు నవీన్ ఆత్మహత్యకు ప్రభుత్వ మే బాధ్యత వహించి మృతుడి కుటుంబానికి రూ.20లక్షల ఎక్స్‌గ్రేషియాను ప్రభుత్వమే ప్రకటించాలని కోరారు. అయన వెంట నాయకులు బానోతు సారంగపాణి, చెట్టుపల్లి మురళీధర్, ఊడుగుల ప్రవీణ్, కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, పాల్వాయి రాజేశ్వర్‌రావు తదితరులు ఉన్నారు.

'గొర్రెల' డీడీలు వాపస్

(5వ పేజీ తరువాయి)

తిరిగి ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. తాము ఎంతో ఆశతో అప్పుచేసి మరీ డీడీలు కడితే గొర్రెలు ఇవ్వకపోవడం బాధాకరమని లబ్ధిదారులు వాపోతున్నారు.

ఎట్టకేలకు వాటాధనం వెనక్కి..

ఇస్తే గొర్రెలు ఇవ్వండి.. లేదా మా పైసలు మాకు ఇవ్వండి అంటూ ఏడాదిగా గొల్ల కురుమలు జిల్లా పశుసంవర్ధక శాఖ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. లబ్ధిదారుల నుంచి ఒత్తిడి పెరగడంతో ఆ శాఖ అధికారులు పరిస్థితిని కలెక్టర్‌తోపాటు ఆ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వారి మొర ఆలకించి ఎట్టకేలకు వాటాధనం చెల్లించిన వారికి తిరిగి వారి వాటాధనాన్ని చెల్లించేందుకు సిద్ధమయ్యారు. త్వరలోనే వారి డీడీలను తిరిగి చెల్లిస్తామని అధికారులు పేర్కొన్నారు.

లబ్ధిదారుల వాటాధనాన్ని తిరిగి చెల్లిస్తాం

బాలకృష్ణ, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి



డీడీలు కట్టి గొర్రెలు రాని లబ్ధిదారు వాటాధనాన్ని తిరిగి ఇవ్వాలని దరఖాస్తు చేసుకుంటున్నారు. దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు, బ్యాంకు ఖాతాలను మండల స్థాయిలో పరిశీలించి, జిల్లా కార్యాలయానికి తెప్పించుకుంటున్నాం. ఫైల్‌ను తయారు చేసి జిల్లా కలెక్టర్ తోపాటు మాశాఖ ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకెళ్తున్నాం. త్వరలోనే లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తాం.

కాంగ్రెస్‌లో వరంగల్ హీట్!

(5వ పేజీ తరువాయి)

మంది ఆశావహులు కాంగ్రెస్ పెద్ద చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఈ క్రమంలో టికెట్ ఆశిస్తున్న దొమ్మాటి సాంబయ్య, జన్ను పరంజ్యోతి, పసునూరి దయాకర్, ఇందిరతో పాటు మరో నలుగురైదుగురిని అధిష్ఠానం పిలిచి చర్చలు జరిపినట్లు సమాచారం. సునిల్ కనుగోలు సర్వే రిపోర్టు కూడా ఆశావహుల ముందుంచి పోటీపై వారి అభిప్రాయాలు సేకరించిందని, త్వరగా వరంగల్ సీటుపై తేల్చాలని సీఎం రేవంత్‌రెడ్డి కూడా సూచించినట్లు తెలిసింది.

వరంగల్ కోసం సీపీఐ పట్టు..

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పని చేసిన సీపీఐ లోక్‌సభ ఎన్నికల్లోనూ పొత్తు కొనసాగించాలని, అందులో భాగంగా తమకు వరంగల్ సీటు ఇవ్వాలని లేదంటే కరీంనగర్ ఇవ్వాలని, దీనిపై ఒకట్రెండు రోజుల్లో తేల్చాలని కోరుతోంది. కానీ కాంగ్రెస్ జనరల్ స్థానమైన కరీంనగర్‌ను వదులుకునే అవకాశం లేకపోవటంతో ఎస్సీ రిజర్వుడు స్థానమైన వరంగల్ తమకు దక్కుతుందనే ధీమాలో కమ్యూనిస్టులున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ అభ్యర్థిత్వం నుంచి కడియం కావ్య తప్పుకోవడం, ఆమె తండ్రి కడియం శ్రీహరి, ఆమె త్వరలోనే కాంగ్రెస్‌లో చేరతారన్న ప్రచారం నేపథ్యంలో కాంగ్రెస్ అభ్యర్థిత్వం ఎవరికి దక్కుతుందోనన్న చర్చ జరుగుతోంది.

శ్రీభద్రకాళీ దేవాలయ హుండీ లెక్కింపు

వరంగల్ కల్చరల్, మార్చి 28: నగరంలోని శ్రీభద్రకాళీ దేవాలయంలో గురువారం హుండీలను దేవాదాయశాఖ కార్యాలయ పరిశీలకులు ఎం.అనిల్‌కుమార్ సమక్షంలో లెక్కించారు. రూ.39లక్షల33వేల240 ఆదాయం వచ్చింది. 387 అమెరికన్ డాలర్లు, 30 బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ పౌండ్స్, 31 మలేషియా రింగెట్స్ లభించాయి. హుం డీలో లభించిన వెండి, బంగారంను తిరిగి హుండీలోనే చేశారు. కాగా ఆదాయాన్ని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో దేవాలయం పేరుపై జమ చేశారు. కార్యక్రమంలో శ్రీలక్ష్మి వెంకటేశ్వర సేవా సమి తి సభ్యులు, దేవాలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు, దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.


ఆర్బీఐ నినాదాల పోటీలో రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానం



విద్యార్థి ఆకాష్, గైడ్ టీచర్ మమతను అభినందిస్తున్న డీఈవో

చెన్నారావుపేట, మార్చి 28 : ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల సందర్భంగా రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ఆన్‌లైన్ వేదికగా నిర్వహించిన నినాదాల పోటీలో వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ తొమ్మిదో తరగతి విద్యార్థి వెలిదె ఆకాశ్ రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో లిచిచాడని హై స్కూల్ హెడ్మాస్టర్ టి.జయ, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ హవేలీ రాజు గురువారం తెలిపారు. అలాగే ఇదే పాఠశాల ఎనిమిదో తరగతి విద్యార్థిని బి.కీర్తన రాత్రికి రాత్రే నేను మిలియనీరుగా మారితే ఆ డబ్బును ఎలా ఉపయోగిస్తాను అనే అంశంపై నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ఆకాశ్ ప్రశంసాపత్రం, రూ. 4000, కీర్తనకు రూ.2000 నగదు బహుమతి అందించిందన్నారు.

ఇద్దరు విద్యార్థులు, గైడ్ టీచర్లు మమత, మాధవిలను డీఈవో వాసంతి అభినందించిందన్నారు. జిల్లా, రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు, గైడ్ టీచర్లను ఉపాధ్యాయులు అభినందించారు.



WANTED

★ హన్మకొండ, వరంగల్ లోకల్‌లో పని చేయుటకు టెలికాలర్స్, రిసెప్షనిస్ట్, సిస్టమ్ ఆపరేటింగ్ అర్జెంటుగా కావలెను. జీతం : 8,000 – 10,000. సెల్ : 8688072125
AJW-188009

సెక్యూరిటీ గార్డ్స్, సూపర్‌వైజర్స్ కావలెను

★ హన్మకొండ, వరంగల్ లోకల్‌లో పని చేయుటకు సెక్యూరిటీగార్డ్స్, సూపర్‌వైజర్స్ అర్జెంటుగా కావలెను. జీతం : 12,000 – 14,000. 8గం॥, 12గం॥ కలవు. సెల్ : 8309693457
AJW-188008

సెక్యూరిటి గార్డ్స్ వెంటనే కావలెను

★ WGL, HNK నందు గల Show Rooms, Hospitals నందు సెక్యూరిటీ గార్డ్స్ వెంటనే కావలెను. మరియు మా ఆఫీస్ నందు ఆఫీస్ అసిస్టెంట్ వెంటనే కావలెను. జీతం : 10,000/- to 15,000/-. సం.ప్ర॥ 6309922608.
AJW-0367

WANTED HOSPITAL STAFF

★ మెడికల్ షాప్ Boys / ఫార్మసిస్ట్‌లు, GNM నర్సులు, O.T. Assts. కావలెను. సంప్ర॥ GUARDIAN HOSPITAL ములుగు 'X' రోడ్, WGL. 12 to 2 pm.
AJW-0368

FLAT FOR SALE

★ GMR Brindawan Apartments లో తూర్పు ఫేసింగ్‌తో, H బ్లాక్‌లోని 3 బెడ్రూం (3BHK) అమ్మబడును. సంప్ర॥ 9849528260, 8989060665, 8143119333
AJW-188002

PLOTS FOR SALE

★ Kuda Layout Plots for Sale. Ready to House Construction at Near KITS College, Erragattu Gutta, Ambala Road, HNK. Contact : Srikanth. 7013397258, 8328168015
AJW-159741

PLOTS FOR SALE

★ Kuda Layout Plots for Sale. Ready to House Construction at Near Gorrekunta, Pothurajpally, Warangal. Contact : Srikanth. 7013397258, 8328168015
AJW-159742

TUITIONS

★ EAMCET Short Term Coaching, Tuitions for Diploma, B.Tech Students. Cont : KALESHWARI INSTITUTE OF MATHS & SCIENCE, near MGM Hospital, Warangal. Cell : 9032857572, 8186050481
AJW-159736

LEASE / RENT

HNK, అదాలత్ నుండి K.L.N రోడ్‌కు వెళ్ళే మేయిన్ రోడ్ (S.V కాలనీ) రోడ్ నెం.5, 4 అంతస్తుల భవనం ప్రతీ ఫ్లోర్ 1650 Sft. కిరాయికి / లీజ్ కు ఇవ్వబడును. (న్యూ బిల్డింగ్). సెల్: 9502879612
AJM-11618

ప్రకటనల కొరకు సంప్రదించండి

హన్మకొండ
9985400013
8978510273
వరంగల్
9985406150
9985408173
జనగామ
9866431354
మహబూబాబాద్
9985418040
తొర్రూర్
9985418040
నర్సంపేట
9985418040
భూపాలపల్లి
9985401232
పరకాల
9985401232

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా పమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవీటీ